


నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

సోమవారం
27-1-2025
పేజీలు 10

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-విశాఖ జిల్లా ప్రగతిని వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు -కనువిందు చేసిన ప్రగతి శకటాలు -446 మందికి ప్రతిభా పురస్కారాల ప్రదానం**





**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్**

విశాఖపట్నం పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాంతత్ర్య సమరయోధులు, పద్మ అవార్డుల విజేతలు, రాజకీయ ప్రముఖులు, న్యాయ, పరిపాలనా అధికారులు వేడుకల్లో భాగస్వామ్యం కాగా.. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా డీసీపీ మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ ఓపెన్ టాప్ వాహనంపై మైదానాన్ని సందర్శించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఎన్.వి. రమణ సారథ్యంలో మార్చ్ ఫాస్ట్ మొదలు కాగా పోలీస్ సిబ్బంది, ఎన్.సి.సి. క్యాడెట్లు కవాతు నిర్వహించారు. వారి నుంచి కలెక్టర్, వేదికపై ఆశీనులైన ఇతర అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. శాంతికి చిహ్నం, జాతి సమైక్యతను చాటి చెబుతూ జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు జాతీయ జెండా రంగులతో కూడిన బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం జిల్లా మిగతా 2లో

# 2047 నాటికి స్వర్ణ విజయనగరాన్ని సాధిద్దాం

**గణతంత్ర దినోత్సవ సందేశంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ -పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఘనంగా వేడుకలు -ఉత్తమ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు**



**విజయనగరం బ్యూరో, జనవరి 26, మేజర్‌న్యూస్:**

2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా మన జిల్లాను సువర్ణ విజయనగరంగా మార్చేందుకు ప్రణాళికా బద్దంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అమలులో మనవంతు పాత్రను పోషిద్దామని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం అత్యంత ఘనంగా జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గౌరవ వందనాన్ని స్వీకరించారు. సాయుధ దళాల పెరేడ్‌ను పరిశీలించి, వారి పెరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి తమ సందేశాన్ని వినిపించారు. జిల్లా అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ అంశాల్లో భాగంగా జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, వాటి సాధనా ప్రణాళికలను వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రముఖులను కలెక్టర్ పరిచయం చేసుకొని కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు జాగిలాల ప్రదర్శన అబ్బుర పరిచింది. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అహ్లాదపరిచాయి. ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటిచెబుతూ ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విన్యాసాలను అగ్నిమాపకశాఖ సిబ్బంది ప్రత్యక్షంగా చేసి చూపించి, ప్రజల్ని చైతన్యపరిచారు. పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ మిగతా 2లో



# అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 26, మేజర్‌న్యూస్:**



స్థానిక ఎన్.టి.ఆర్. స్టేడియంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ఎస్.పి. తుహిన్ తుహిన్ సిన్హా తో కలిసి పోలీసు పెరేడ్ ను పరిశీలించారు. పరేడ్ కమాండరు మన్మధరావు సారధ్యంలో పోలీసు దళాలు కవాతు నిర్వహించి ముఖ్యఅతిధికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లాలో అభివృద్ధి, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రగతి గూర్చి తెలియజేసారు. కార్యక్రమంలో పోలీసు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎ.పి.ఐ.ఐ.సి, వైద్య ఆరోగ్యశాఖ, ప్రాధమిక రంగాలైన వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధకశాఖ, రోడ్లు భవనాలు శాఖ, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్, గిరిజన సంక్షేమశాఖ, రవాణాశాఖ, ఎక్సైజ్ శాఖ, పౌరసరఫరాలశాఖ, విపత్తుల నిర్వహణశాఖ లు వారి శాఖల వారీగా అమలు చేస్తున్న పథకాలను తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించగా ప్రాధమిక రంగాలైన వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధకశాఖ శకటానికి మొదటి బహుమతి, గిరిజన సంక్షేమశాఖ శకటానికి రెండవ బహుమతి , ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్ శకటానికి మూడవ బహుమతి లభించగా, కన్సులేషను బహుమతులలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటానికి మొదటి బహుమతి, ఎ.పి.ఐ.ఐ.సి, శకటానికి రెండవ బహుమతి, రవాణాశాఖ శకటానికి మూడవబహుమతి అందజేసారు. సాంస్కృతిక ప్రదర్శనలలో భాగంగా విద్యార్థినులు ప్రదర్శంచిన అనేక నృత్యాలు ఎంతగానో అలరించాయి. విద్యుత్ శాఖ, భూగర్భ మరియు గనులు శాఖ, జిల్లా క్రీడాసాధికారసంస్థ, మెప్మా, పరిశ్రమలశాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, జిల్లా గ్రామ పంచాయతీ శాఖ, గృహనిర్మాణ సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, సర్వే మరియు భూమి రికార్డులు శాఖ, పాఠశాల విద్యాశాఖలు ప్రభుత్వ మిగతా 2లో

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

**అట్టహాసంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**






**పార్వతీపురం, జనవరి 26, మేజర్‌న్యూస్**

పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు, సీఆర్పిఎఫ్,ఎన్.సి.సి క్యాడెట్లు, హెూమ్ గార్డ్స్ చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందనం తదితర అధికారిక ప్రక్రియల నడుమ గణతంత్ర వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. తొలుత వేదికకు చేరుకున్న జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ కు జిల్లా ఎస్.పి ఎస్.వి.మాధవ్ రెడ్డి స్వాగతం పలుకగా కలెక్టర్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం కలెక్టర్ కు సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయగీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనంలో పరేడ్ మైదానాన్ని సందర్శించి పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా మిగతా 2లో

# పంచాయతీల్లో జాతీయ జెండా ఎగుర లేదాయే..!

**-గణతంత్ర దినోత్సవం ఆ పంచాయతీలకు లేదా? -గ్రామాల్లో సర్పంచ్ వైసిపి, పాలన మాత్రం కూటమి నాయకులది.. -సర్పంచ్ ను పిలిస్తే మేము సహకరించం.. -గ్రామాల్లో ప్రథమ పౌరులకు దక్కని గౌరవం**




**అనకాపల్లి, జనవరి 26, మేజర్‌న్యూస్:**

జిల్లా కేంద్రమైన అనకాపల్లిలోని పలు పంచాయతీల్లో గ్రామ ప్రథమ పౌరులకు కూటమి ప్రభుత్వంలో గౌరవం కరువైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కొనసాగుతున్న పంచాయతీ రాజ్ శాఖలో అసలు ఏం జరుగుతుందో గమనిస్తున్నారా? చాలా గ్రామ పంచాయతీల్లో పాలన కుంటుపడుతుంది. పలు పంచాయతీల్లో అయితే జాతీయ జెండా ఎగురవేయడం మాకు అలవాటు లేదు, వద్దులేండి అని కూటమి నాయకులు అవగాహన లేమి ప్రగల్భాలు పలకడం హేయం. వైసిపి సర్పంచులు, కూటమి నాయకుల మధ్య ఆదిపత్య పోరు నడుస్తుంది. దేశ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేయాల్సి ఉండగా నాయకుల ఎడమొహం, పెడ మొహం వలన పూర్తిగా గణతంత్ర వేడుకలు నిర్వహించకుండా కొంతమంది కార్యదర్శిలు ఎగ్గొడితే, మరికొంత మంది ఎవడు చూస్తాడు లే అంటూ హేళన చేయడం హాస్యాస్పదం. సదరు ప్రభుత్వ ఉద్యోగానికి ఇచ్చే గౌరవం ఇదేనా. కనీసం పంచాయతీల్లో కార్యదర్శిలైనా జెండాను ఆవిష్కరించవచ్చు. మరెందుకు మిగతా 2లో

# 'వాల్తేర్'లో అన్నింటా ఆల్ టైం రికార్డ్...!

**ఘనంగా రైల్వేలో 76 వ గణతంత్ర వేడుకలు -వార్షిక ఆదాయం రూ 10,268 కోట్లు -రద్దీ సమయాల్లో గతం కంటే అదనంగా 50 రైళ్లు.. : డిఆర్ఎం మనోజ్ కుమార్ సాహు**

**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్**



ఎగుమతి..దిగుమతుల్లోనే కాదు...రాబడిలోనూ ఆల్ టైం రికార్డు సాధించిందని వాల్తేర్ డివిజనల్ మేనేజర్ మనోజ్ కుమార్ సాహు అన్నారు. వాల్తేర్ డివిజన్ కేంద్రమైన విశాఖలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం రైల్వే న్యూ కాలనీ మైదానంలొ ఘనంగా నిర్వహించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, సివిల్ డిఫెన్స్, భారత్ స్కౌట్స్, గైడ్స్‌కు చెందిన దళ సభ్యులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో డివిజన్ సాదించిన లోడింగ్ రాబడి రెండింటిలోనూ డివిజన్ ఆల్-టైమ్ రికార్డ్ కి చేరుకుందని పేర్కొన్నారు. డివిజన్ లో 76.48 మిలియన్ టన్నుల లోడింగ్ జరిగిందని, తద్వారా రూ. 10,268 కోట్లు ఆర్జించినట్టు చెప్పారు. ఉద్యోగుల సమిష్టి కృషి కారణంగానే ఇంతటి ఘనత సాధించామని ఉద్యోగులను అభినందించారు. అత్యధిక నాన్-ఫేర్ రాబడి ఆదాయాలు రూ. 8.12 కోట్లు , అత్యధిక స్క్రాప్ అమ్మకాలు రూ. స్క్రాప్ డిస్పోజల్ ద్వారా 161.53 కోట్లు సమకూరిందని తెలిపారు. వాల్తేరులో అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, డివిజన్ స్థిరంగా మంచి పనితీరు కనబరిచిందని,కొత్త రికార్డులను సృష్టించిందన్నారు. వీటిలో 69 కిలోమీటర్ల రెట్టింపు మూడవ లైన్‌వర్క్‌లు వృద్ధాప్య మెకానికల్ లివర్ ఫ్రేమ్‌లను మార్షలింగ్ యార్డ్ వద్ద ఎలక్ట్రికల్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లకు మార్చడం. సిగ్నలింగ్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ఈ విభాగం ఏడు పాత ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలను భర్తీ చేసిందన్నారు. సరుకు రవాణా ట్రాఫిక్ విషయాని కొస్తే, ఈ విభాగం ఇప్పటివరకు 1,366 సుదూర సరుకు రవాణా రైళ్లను నడిపిందన్నారు. భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప ఆదర్శాలను గుర్తు చేసుకోవాలన్నారు. డివిజన్ మిగతా 2లో

# జీవీఎంసీలో ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహాత్మా గాంధీకి పూలమాలలు అర్పించిన ప్రముఖులు**

**విశాఖపట్నం, జనవరి 26, మేజర్‌న్యూస్**

దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ ఫలాలు అందాలని జిల్లా కలెక్టర్ మరియు జివిఎంసి ఇన్ చార్జ్ కమీషనరు ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి, జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు నగర మేయరు గొలగాని హరి వెంకటకుమారి తో కలిసి భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనాలు అర్పించారు.

భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఆవరణలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధికారులతో కలిసి నిర్వహించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను నగర



# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





(మొదటి పేజీ తరువాయి)
ప్రగతి విశేషాలను వివరిస్తూ కలెక్టర్ అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు.

**కమనీయం.. రమణీయం...**

వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని, దేశ సమగ్రతను చాటి చెప్పాయి. దేశభక్తి గీతాలతో.. గేయాలతో.. నృత్యాలతో విద్యార్థినీ, విద్యార్థులు అందరినీ అలరించారు. నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే వందేమాతరం.. అందామ అందరం అనే గేయ నృత్య ప్రదర్శనతో ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరింపజేశాయి. పాడుదమా స్వేచ్ఛా గీతం అంటూ ప్రభుత్వ క్వీన్ మేరీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, నెత్తురు మరిగితే.. ఎత్తర జెండా అంటూ తోటగరువు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, బాలలం మేం.. బాలలం మేము అంటూ బాల భవన్ పాఠశాల విద్యార్థులు, చక్ దే ఇండియా పేరుతో ఆనందపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు, జగతి సిగలో.. జాబిలమ్మకు వందనం అంటూ క్యాథరిన్ విద్యార్థులు, నమో నమో భారతాంబే అనే పాటకు, అనన్య భారతం అంటూ సేక్రడ్ హార్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గేయ నృత్య ప్రదర్శనలు చేశారు. వేడుకకు హాజరైన అధికారులు, ప్రముఖులు కరచాల ధ్వనులతో విద్యార్థులను అభినందించారు.

**కదిలిన ప్రగతి శకటాలు..**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతిబింబించేలా జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలోని ప్రగతిని తెలియజేస్తూ తొమ్మిది శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖపై జీవీఎంసీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై విద్యాశాఖ, ఎస్ఎస్ఏ, దీపం-2 పథకంపై సివిల్ సప్లైస్, నా ఆరోగ్యం - నా హక్కు అనే అంశంపై వైద్యారోగ్య శాఖ, పేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డీఆర్డీఏ, మహిళా సాధికారతను తెలియజేస్తూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, పీఎం సూర్యఘర్ విశిష్టతను తెలియజేస్తూ ఈపీడీసీఎల్, ప్రగతికి 10 సూత్రాల స్వర్ణాంధ్ర సాకారం అనే అంశంపై గృహ నిర్మాణ శాఖ, వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశాలతో కూడిన ఆయా శాఖలు శకటాలను ప్రదర్శించాయి. వీటితో పాటు ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది కవాతు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. సంబంధిత ఏర్పాట్లను ఇన్ ఛార్జి అధికారి అయిన సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పర్యవేక్షించారు.

**నగదు ప్రోత్సహకాల అందజేత..**

వివిధ రకాల ఉత్పత్తులను, కార్యక్రమాలను, సాధించిన ప్రగతిని వివరిస్తూ వ్యవసాయ, పశుసంవర్థక, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, మత్స్యశాఖ, ఐసీడీఎస్, డ్వామా, ఎస్సీ, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేశారు. స్టాళ్లను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. వివిధ రకాల వస్తువులను ప్రదర్శనలో ఉంచారు. అలాగే మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.39.90 లక్షలతో సమకూర్చిన వివిధ పరికరాలను, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా కేజ్ యూనిట్లను, డస్ట్ బిన్లను, నగదు ప్రోత్సాహక పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

**శకటాల ప్రదర్శనలో విజేతలు..**

ప్రగతి విశేషాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విశాఖలిపై జీవీఎంసీ తయారు చేసిన శకటం అందరినీ విశేషంగా ఆకట్టుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. లిపేదరికం లేని సమాజమే - మన ప్రభుత్వ ఆశయం అనే అంశంపై డీఆర్డీఏ ప్రదర్శించిన శకటం ద్వితీయ స్థానం సొంతం చేసుకోగా, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై వీఎంఆర్డీఏ రూపొందించిన శకటం తృతీయ స్థానంలో నిలిచింది. ఇదిలా ఉండగా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రూపొందించిన శకటం ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. కలెక్టర్ చేతుల మీదుగా ఆయా విభాగాల అధికారులు బహుమతులు అందుకున్నారు.

**446 మందికి ప్రతిభా పురస్కారాలు..**

ఉత్తమ సేవలందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఐఏఎస్ అధికారులు కె.ఎస్. విశ్వనాథన్, కె. మయూర్ అశోక్, ఇమ్మడి పృథ్వీతేజ్, డిప్యూటీ కలెక్టర్లు కె. సంగీత్ మాథుర్, సుధాసాగర్, డి.ఎస్. సునీత, జె. మాధవి కలెక్టర్ నుంచి ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన 28 మంది జిల్లా స్థాయి అధికారులు, మిగిలిన కింది స్థాయి అధికారులు, సిబ్బంది పురస్కారాలు స్వీకరించారు. వేడుకల్లో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, ఉత్తర ఎమ్మెల్యే విష్టుకుమార్ రాజు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్. భవానీ శంకర్, న్యాయ, పోలీసు, రెవెన్యూ అధికారులు, రాజకీయ ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికి స్వర్ణ విజయనగరాన్ని సాధిద్దాం

(మొదటి పేజీ తరువాయి)
సేవలను అందిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బందికి, వారి సేవలను అభినందిస్తూ కలెక్టర్ అంబేద్కర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. సుమారు 578 ఉద్యోగులు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా అధికారులకోసం ప్రత్యేకంగా ఈఏడాది రూపొందించిన ప్రశంసా పత్రం అందరినీ ఆకట్టుకుంది. పలు ప్రభుత్వ శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, తమ శాఖాపరమైన ప్రగతి కార్యక్రమాలు, ఉపకరణాలను ప్రదర్శించాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, జిల్లా న్యాయమూర్తి సాయి కల్యాణచక్రవర్తి, ఎస్పి వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి తదితర ప్రముఖులు, ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**అహ్లాదపరిచిన సాంస్కృతిక కార్యక్రమాలు**

స్థానిక కంటోన్మెంట్ మున్సిపల్ హైస్కూల్, బిపిఎం స్కూల్‌కు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు మాస్ డ్రిల్ ప్రదర్శించారు. కొండవెలగాడ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు భరతఖండమే నాదేశం నృత్య ప్రదర్శన చేశారు. విజయనగరం కెజిబివి విద్యార్థులు నమో నమో ఖేదార్నాద్ బోలునాథ శంకర్, నెల్లిమర్ల ఎంజెపిఏపిబిసిడబ్ల్యూఆర్ స్కూల్ విద్యార్థులు జగతి సిగలో జాబిలమ్మ, చీపురుపల్లి, రాజాం బాలభవన్ విద్యార్థులు వందేమాతరం, చీపురుపల్లి, కొత్తవలస, నెల్లిమర్ల డాక్టర్ అంబేద్కర్ బాలయోగి గురుకులం విద్యార్థులు నృత్య ప్రదర్శన, కొత్తవలస జెడ్‌పి స్కూల్ విద్యార్థుల థింసా నృత్యం, నెల్లిమర్ల కెజిబివి విద్యార్థుల పాడుదమా స్వేచ్ఛాగీతం నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. వీటిలో విజయనగరం కెజిబివి విద్యార్థుల ప్రదర్శనకు మొదటి బహుమతి లభించగా, కొత్తవలస జెడ్‌పి హైస్కూల్ కు ద్వితీయ బహుమతి, చీపురుపల్లి, రాజాం బాలభవన్ కు తృతీయ బహుమతి, నెల్లిమర్ల కెజిబివికి ప్రోత్సాహక బహుమతి లభించాయి.

**ప్రగతిని ప్రతిబింభించిన శకటాలు**

స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌లో ప్రభుత్వం నిర్ధేశించిన అంశాల ఆధారంగా వివిధ ప్రభుత్వ శాఖలు శకటాలను రూపొందించి ఆకట్టుకున్నాయి. సున్నా పేదరికంపై ముఖ్య ప్రణాళికాశాఖ, సెర్ప్, హౌసింగ్, ఉపాధి కల్పనపై పరిశ్రమలు, పర్యాటక శాఖలు, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్దిని వివరిస్తూ విద్య, నైపుణ్యాభివృద్ధి, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమం, యువజన సర్వీసులు, క్రీడల శాఖలు, నీటి భద్రతపై నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, ఈపిఎఫ్ఎస్‌టి, రైతు వ్యవసాయ సాంకేతికతను వివరిస్తూ వ్యవసాయ, మత్స్యశాఖలు, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థపై డ్వామా, శక్తి మరియు ఇంధన వ్యయ నియంత్రణను వివరిస్తూ ఇంధనశాఖ, ప్రొడక్షన్ ఫెర్‌ఫక్షన్ పై ఉద్యానశాఖ, స్వచ్ఛాంధ్ర ప్రధాన్యతను వివరిస్తూ ఎంఏయుయుడి, సమగ్ర సాంకేతికతపై ప్రణాళికాశాఖతో పాటు సెంచూరియన్ యూనివర్సిటీ తమ శకటాలను ప్రదర్శించి ఆకట్టుకున్నాయి. ఈ శకటాల్లో విద్యాశాఖ, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శకటానికి మొదటి బహుమతి లభించగా, ఏపిఈపిడిసిఎల్ శకటానికి ద్వితీయ బహుమతి, ఉద్యానశాఖ శకటానికి తృతీయ బహుమతి లభించాయి.

**ఆకట్టుకున్న స్టాల్స్**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్లో వివిధ ప్రభుత్వ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. తమ శాఖాపరమైన కార్యక్రమాలను ఫ్లెక్సీలద్వారా వివరించడమే కాకుండా, వివిధ ఉపకరణాలను, పరికరాలను ప్రదర్శించాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధకశాఖ, వైద్యారోగ్యశాఖ, సెంచూరియన్ విశ్వ విద్యాలయం, ఉపాధి మరియు శిక్షణా శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ, సర్వే శాఖ, గిరిజన సహకార సంస్థ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ, మత్స్యశాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి.

# జీవీఎంసీలో ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి)
ప్రజలకు అందించి విశాఖ నగర అభివృద్ధికి సహకరిస్తున్న నగర ప్రజలు, కౌన్సిల్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎస్.హెచ్.జి మహిళలు, ఆర్పీలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విలేకరులకు కృతజ్ఞతలును తెలిపారు. భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణతంత్ర సాధనకు కృషి చేసిన ఎందరో మహానుభావులు వారందరికీ వందనాలను, అలాగే విశాఖ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి మాట్లాడుతూ గణతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గణతంత్ర సాధనకు కృషి చేసిన ఎందరో మహానుభావులు వారందరికీ పేరు పేరునా వందనాలు తెలిపారు. తదుపరి జీవీఎంసీ ప్రగతి నివేదికను చదివి వినిపించిన అనంతరం జీవీఎంసీ అభివృద్ధికి కృషి చేసిన స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, కార్పొరేటర్లు కోడూరు అప్పలరత్నం, బిపిన్ జైన్, జివిఎంసి అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజినీరు పి.శివప్రసాద రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకారరావు, ప్రధాన వైద్యాధికారి ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, జోనల్ కమీషనర్లు, ఇంజినీర్లు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

## జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు




**విజయనగరం టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్ :**
స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జనసేన పార్టీ నాయకుడు గురాన అయ్యలు అన్నారు.. స్థానిక జీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో గురాన అయ్యలు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆ తర్వాత జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ స్వేచ్ఛాయుత భారతంలో అభివృద్ధి అన్ని వర్గాలకు చేరువ కావాలని, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా ప్రజలందరూ బాధ్యత తీసుకోవాలని ఆకాంక్షించారు. స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తితో భావితరాల కోసం పనిచేసే కొత్త తరం యువత రాజకీయాల్లోకి రావాలని జనసేన పార్టీ కోరుకుంటోందని తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా.. ఏ సమస్య వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాటం అశ్విని, సిరిపురపు దేముడు, నాగులపల్లి ప్రసాద్ , ఎమ్.పవన్ కుమార్, ఇజ్జాడ సాయి, గాడి రమణ, పాలూరి బాబూరావు, యడ్ల బాష, వెంకటేష్, జి.శ్రీనివాస్ , కుమార్, కె.సాయి, పి. ధనరాజ్, భార్గవ్, అభిలాష్, హిమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాలకు భారీ జరిమానా

**- 240 కేజీల చికెన్, 43 కేజీల మటన్,110 కేజీల చేపలు సీజ్**

**- జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్**

**విశాఖపట్నం జనవరి 26, మేజర్‌న్యూస్**
భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన మాంసం దుకాణాల నుండి అపరాధ రుసుం వసూలు చేసి, మాంసం, చికెన్,చేపలు పట్టివేయడమైనదని జీవీఎంసీ చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ పరిధిలో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన చికెన్, మటన్ ,చేపలు దుకాణాలపై జీవీఎంసీ వెటర్నరీ అధికారులు ఆదివారం దాడులు నిర్వహించడమైనదన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ అధికారి డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో చేపలు, చికెన్, మటన్ దుకాణాలకు ఆదివారం సెలవు జీవీఎంసీ ప్రకటించినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన పలు మాంసము దుకాణాలకు అపరాధ రుసుముతో పాటు మాంసాన్ని సీజ్ చేయడమైనదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా తెరిచిన దుకాణదారుల నుండి రూ . 16000/- అపరాధ రుసుము వసూలు చేశామని, 240 కేజీల చికెన్, 43 కేజీల మటన్,110 కేజీల చేపలు, రొయ్యల దుకాణాల నుండి సీజ్ చేసి డంపింగ్ యార్డ్ లో పూడ్చివేయడమైనదని ఆయన తెలిపారు.

# నేడు విశాఖలో ప్రాంతీయ పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

**విశాఖపట్నం జనవరి 26, మేజర్‌న్యూస్**
రీజినల్ టూరిజం ఇన్వెస్టర్స్ ఎంగేజ్మెంట్ పేరుతో నేడు 27వ తేదీన విశాఖపట్టణం వేదికగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు జరగనున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారిణి కె. జ్ఞానవేణి ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక నోవోటెల్ హొటల్లో సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి సదస్సు జరుగుతుందని, జాతీయ స్థాయిలోని దిగ్గజ కంపెనీల ప్రతినిధులు భాగస్వామ్యం కానున్నారని చెప్పారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించే నిమిత్తం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అడ్వెంచర్, క్రూయిజ్ టూరిజం, ఎకో టూరిజం, అరకు కాఫీ, 2024-29 న్యూ టూరిజం పాలసీపై చర్చ జరుగుతుందని, దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, అధికార ప్రతినిధులు చర్చిస్తారని తెలిపారు. ఈ సదస్సులో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, ఛైర్మన్, సీఎస్, పర్యాటక శాఖ ఎండీ, ఇతర ఉన్నాతాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు భాగస్వామ్యం అవుతారని ఆమె ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)
పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి.అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రగతి నివేదికను సభా వేదిక నుంచి చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోజనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బలహీన వర్గాల వారికి అండగా ఉన్నామని, మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచామని కలెక్టర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి తన సందేశంలో వివరించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షోబిందు, లైకా, శాండీ పేరు గల పోలీసు జాగిలాలు (డాగ్స్) చేసిన ప్రదర్శన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా బిందు జాగిలం జిల్లా కలెక్టర్ కు నోటితో పుష్పగుచ్చాన్ని అందజేసి, సెల్యూట్ చేయగా, లైకా జాగిలం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డికి పుష్పగుచ్చాన్ని నోటితో అందించి సెల్యూట్ చేసింది. అనంతరం బిందు,శాండీ, లైకా చేసిన ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి.జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా వివిధ పాఠశాలలు, జూనియర్ కళాశాల విద్యార్థులు చేసిన శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టులు, అమలుచేసిన సంక్షేమ పథకాలు, జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు,అధికారులు,వివిధ దళాల అధికారులు,న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




**ప్రతిభా పురస్కారాలు ప్రదానం**

వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సేవకులకు, అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న 487 మంది అధికారులు, సిబ్బందికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపి ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

**స్టాళ్లను సందర్శించిన కలెక్టర్**

గణతంత్ర వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. సూక్ష్మ నీటిసాగు పథకం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, మహిళా, శిశు సంక్షేమం, వ్యవసాయ, సంప్రదాయ పంటల ఉత్పత్తి తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటుచేయగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఏఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డీ.ఆర్.డి.ఏ పథక సంచాలకులు వై.సత్యంనాయుడు, డీఐపిఆర్ఓ ఎల్.రమేష్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి టి.కనకదుర్గ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లా కేంద్రంలో..



(మొదటి పేజీ తరువాయి)
పథకాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ విశేషంగా ఆకట్టుకొని, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉత్తమ ప్రతిభకనబరిచిన జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, రెవిన్యూ, ఇతర శాఖల సిబ్బందికి జిల్లా కలెక్టరు ప్రశంశా పత్రాలు అందజేసారు. చివరగా వివిధప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషను స్టాల్స్ జిల్లా కలెక్టరు సందర్శించారు. సర్వశిక్షా అభిమాన్ స్టాల్ నందు విద్యార్థులు ఏర్పాటు చేసిన నూతన ఆవిష్కరణల నమూనాల వివరాలను తెలుసుకొని, విద్యార్థులను ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా, సంయుక్త కలెక్టర్ ఎం. జాహ్నవి, ఎ.పి.ఇ.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి. పృధ్వీతేజ్, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, ఎ.పి. స్టేట్ హౌసింగు కార్పొరేషను చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఎ.పి.గవర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ మాల సురేంద్ర, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, అనకాపల్లి, నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారులు షేక్ ఆయిషా, వి.వి. రమణ, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో జాతీయ జెండా ఎగుర లేదాయే..!

(మొదటి పేజీ తరువాయి)
ఎగ్గొట్టినట్లు. అసలు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణ అనేది పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శులకు అవగాహన ఉందా? అవగాహన లేని కార్యదర్శిలపై జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఆదేశాలు చర్యలు తీసుకుంటారా? సత్యనారాయణ పురం, మార్టూరు, బవులవాడ, పీఎస్ పాలెం, పాపయ్య పాలెం, వూడేరు, సీతానగరం, తగరంపూడి, గొలగాం, రొంగలివానిపాలెం, వేట జంగాల పాలెం, సంపతిపురం, మారేడుపూడి తదితర పంచాయతీల్లో జెండా ఆవిష్కరణ చేయలేదని సదరు కార్యదర్శిల పై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారులను, జిల్లా కలెక్టర్ ను పలువురు కోరుతున్నారు.



# వాల్తేర్'లో అన్నింటా..

(మొదటి పేజీ తరువాయి)
అద్భుతమైన వృద్ధి సాధించడం జరిగిందని, సిబ్బంది యొక్క అవిశ్రాంత ప్రయత్నాలకు నిర్మాణాత్మక పని, టీమ్ స్పిరిట్, సానుకూల ఆలోచన నిబద్ధత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. విభజన స్థిరంగా పురోగమిస్తున్నదని, ఇతర విభాగాలకు రోల్ మోడల్‌గా మారుతుందని పేర్కొన్నాడు. ప్రయాణీకుల సేవల పరంగా, డివిజన్ మూడు అదనపు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టిందని, విశాఖపట్నం-సికింద్రాబాద్, విశాఖపట్నం-భువనేశ్వర్, విశాఖపట్నం-దుర్గ్. అదనంగా, ఎక్కువ మంది ప్రయాణీకులకు వసతి కల్పించడానికి 39 జనరల్ క్లాస్ కోచ్‌లు విశాఖపట్నం-మూలం రైళ్లకు చేర్చబడ్డాయి. పండుగలు, తీర్థయాత్రల సమయంలో ప్రత్యేక రైళ్ల డిమాండ్‌ను కూడా ఈ విభాగం అందించింది, అంతకుముందు సంవత్సరంలో 474 తో పోలిస్తే ఈ ఏడాది మొత్తం 526 ప్రత్యేక రైళ్లను నడుపుతోందన్నారు. అనంతరం ఈస్ట్ కోస్ట్ రైల్వే విమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మధుస్మిత సహూ, కార్యదర్శి ఎగ్జిక్యూటివ్ సభ్యులతో కలిసి, సుమారు 100 మంది రోగులకు ఆరోగ్య పానీయాలు పండ్లను పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలు,గుర్తింపు యూనియన్ల సభ్యులు రిపబ్లిక్ డే వేడుకలకు హాజరయ్యారు.

# శంబర జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు

• జాతరలో వృద్ధులకు, విఐపి లకు ప్రత్యేక దర్శనం • భక్తులకు ఉచిత ప్రసాదాలు పంపిణీ దేవదాయ ఏర్పాట్లు

• చిన్నారులకు ఉచితంగా పాలు సరఫరా • ఆన్లైన్లోనే అమ్మవారి దర్శనం టికెట్లు • జాతరకు 700 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు



<u>మక్కువ, జనవరి 26, మేజర్ న్యూస్ :</u>
నేటి నుండి ప్రారంభం కానున్న ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచ శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకంంర్యాలు కల్పించమన్నారు. జాతరకు వచ్చే ఏ పక్క భక్తుడు కూడా అసౌకర్యానికి గురికా గోడదన్న సంకల్పంతో జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో , అన్ని శాఖల సమయంతో జాతర ఏర్పాట్లు అన్ని పూర్తి చేయడం జరిగింది. అందరి సమన్వయంతో జాతర విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగించామని శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. జాతర విజయవంతం కావాలంటే ముఖ్యంగా గ్రామస్తుల సహకారం కూడా ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఏడాది శ్రీ పోలమాంబ జాతరను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన జాతరగా గుర్తించడంతో గతం కంటే భక్తులు అధికంగా వస్తారన్న అంచనాలతో జాతర ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి జాతరకు ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు రావచ్చున్న అంచనాలతో జాతర ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టారు. జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన వృద్ధులకు మరియు విఐపి లకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అలాగే అమ్మవారిని దర్శించుకునే భక్తులకు ఉచిత ప్రసాదాలు అందించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లు ఏర్పాటు చేసిన ప్రదేశంలో బెంగాల్ పెండల్స్ తో గతము కంటే భిన్నంగా చలవ పందిర్లు ఏర్పాటు చేయడం జరిగింది. చలువ పందిరి లోపట ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులు సౌకర్యం గురు కాకుండా ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేపట్టారు. జాతర లో సేవలందించేందుకు దేవదాయ శాఖ వివిధ దేవాలయాల నుండి సుమారు100 మంది అధికార సిబ్బందిని డిప్యూటేషన్య నియమించారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులు ఆన్లైన్ లోనే టిక్కెట్లు పొందాలని, ఆన్లైన్ టికెట్లు టికెట్లు కౌంటర్ వద్ద అందించేందుకు చర్యలు చేపట్టారు. అమ్మవారిని దర్శించుకునే భక్తులు ఉచిత దర్శనం తో పాటు, ప్రత్యేక దర్శనం, శీఘ్ర



దర్శనం కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు పులిహోర, లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచారు. దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు క్యూ లైన్ వద్ద తాగునీటి సౌకర్యం కల్పించడమే గాక, చిన్నపిల్లలకు ఉచితముగా పాలు సరఫరా చేసేందుకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఏర్పాట్లు చేపట్టారు. ఏడాది భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంజూరు చేసిన నిధులతో గ్రామంలో సిసి రోడ్డుతో పాటు , చదురుకుడి వనం గుడి వద్ద



రోడ్లు నిర్మాణం చేపట్టారు. చదువు గుడి వద్ద అతి విషయాలవంతమైన ప్లాట్ఫారాలు నిర్మించారు. క్యూ లైన్ ఏర్పాటు చేసే ప్రదేశం అంతా ప్లాట్ఫారం నిర్మించారు. యాత్ర స్థాలంలో భక్తులు రద్దీన్ తగ్గించేందుకు, అమ్మవారిని దర్శించుకునే భక్తులు తిరిగి గోముఖీనది ఒడ్డున నిర్మించిన విశాలవంతమైన ప్లాట్ఫారం వద్దకే మరల చేరుకునే విధంగా దేవదాయ శాఖ ఏర్పాటు చేసింది. జాతరలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దుకాణాలన్నీ ఒకే వైపు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టారు. దీనివల్ల రద్దీని తట్టుకునే అవకాశాలు ఉన్నాయి.

**700 మంది పోలీసులతో ప్రతిష్ట బందోబస్తు :-**
జాతరకు వచ్చే భక్తుల భద్రత ఏర్పాట్లు పోలీస్ శాఖ 700 మంది పోలీసులతో పటిష్ట బద్ధపస్తు ఏర్పాటు చేస్తుంది. ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ఆపంచినీయ కార్యక్రమాలకు అవకాశం లేకుండా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే అనేకమార్లు గ్రామంలో సినిమాను తిరిగే ప్రదేశం , క్యూలైన్లు , వనం గుడి క్యూ లైన్లు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు పర్యవేక్షించారు.

**166 బస్సులతో జాతరకు వచ్చే భక్తులు తరలింపు :-**
సోమవారం నుండి ప్రారంభం కానున్న శంబర అమ్మవారి జాతరకు వచ్చే భక్తులను సౌకర్యంగా తరలించేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో 166 బస్సులు ఏర్పాటు చేశారు.

## రక్షణ రంగ ఉద్యోగులు సేవలు ప్రశంసనీయం

### ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

<u>ఎన్ ఎ డి జంక్షన్. జనవరి 26, మేజర్ న్యూస్ :</u>
భారత స్వాతంత్ర పోరాటంలో ఎంతో మంది మహాత్ములు అందించిన సేవలు మహనీయమని ఈష్టన్ నావెల్ కమాండ్ డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శీనుబాబు కొనియాడారు. ఆదివారం



కాకాని నగర్ లోని కే టి బి కళాక్షేత్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గంట్ల శ్రీను బాబు తొలుత భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ దేశ రక్షణలో రక్షణ రంగ ఉద్యోగులు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. నాటి త్యాగ మూర్తులు అందించిన ఫలాలు నేడు అందరు అనుభవిస్తున్నామన్నారు. అధికారులు, ఉద్యోగులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోగలమన్నారు. ఈ సందర్భంగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేవెల్ డాక్ యార్డ్ కే టీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి, కార్యదర్శి విజనగరి భాస్కరరావు. కార్యవర్గ సభ్యులు ఎస్ రమణ, బి ఎస్ నాయుడు సన్యాసిరావు. రాజ్ కుమార్,యోగిత. పలువురు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్



<u>విశాఖపట్నం జనవరి 26, మేజర్ న్యూస్ :</u>
మీరు ఇచ్చే రక్త దానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె 60 వార్డులో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పి వి యస్ హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు కార్పొరేటర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రక్తదానం వలన ఎందరో ప్రాణాలు కాపాడగలుగుతామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించి రక్తదానాన్ని చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మరియు పివి యస్ హెల్పింగ్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం కోసం సందర్భంగా సంస్థ ఫౌండర్ పివి సురేష్ ఆధ్వర్యంలో సేకరించిన రక్తం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన పీవీ సురేష్ ను మేయర్ అభినందించారు.

## కొత్తూరు మండలంలో గణతంత్ర వేడుకలు

<u>కొత్తూరు జనవరి 26(మేజర్ న్యూస్ )</u>
పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో డ బ్బై ఆరవ గణతంత్ర దినోత్సవం వేడుకలు ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇంచార్జ్ యంపిడిఓ బివియస్ ఆర్ ప్రసాదరావు (రాంబాబు ) జాతీయ పతాకాన్ని





ఎగుర వేశారు. ఈ కార్యక్రమానికి దేశం పార్టీ నాయకులు, మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, యంపిపి సవర సావిత్రి ముఖ్య అతిధులు గా హజరు కాగా, చల్ల ధర్మరావు పడాల వెంకట కృష్ణ, పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అమలు లోనికి వచ్చి డబ్బై ఆరు సంవత్సరాలైందని, దేశంలో స్వేచ్ఛ గా వ్యవహ రించేందుకు రాజ్యాంగమే నని అన్నారు, పేద బడుగు వర్గాల ప్రజలఅభ్యున్నతి కి ఎంతో దోహద పడు తుందన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్లో జాతీయ పతకాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు, తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ రవిచంద్ర, ఉన్నత పాఠశాలలో హెచ్ యం వై గోవిందరావు ఎగురవేశారు. మెట్టూరు జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల లో ఘనంగా రిపబ్లిక్ వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు, అరుఓలు దశరథరావు హాజరయ్యా రు.భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో రిపబ్లిక్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ప్రభుత్వ విప్

### కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి

<u>కురుపాం, జనవరి 26, మేజర్ న్యూస్ :</u>
కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. అలాగే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ఈరోజు నుండే అమలులోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల పార్టీ అధ్యక్షులు కలిశెట్టి.కొండయ్య, జనసేన నియోజకవర్గ సమ న్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు భారతమ్మ, మాజీ ఎంపీపీ రమణమూర్తి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వంశీ, చందక రామకృష్ణ, సుఖేష్ చంద్ర పండా, అజిత్, ప్రసాద్, శ్రీరామ్, సాయి, ప్రశాంత్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## సూర్యనారాయణను వరించిన ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డు

### జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న సూర్యనారాయణ

<u>గరుగుబిల్లి, జనవరి26, మేజర్ న్యూస్:</u>
విధి నిర్వహణలో ఉత్తమప్రతిభ కనబరిచిన మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచాయతీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్)గా పనిచేస్తున్న నల్ల సూర్యనారాయణ గణతం త్రదినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ క్షేత్ర సహాయకులు అవార్డును అందుకున్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్య నారాయణ సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు గణతంత్రదినోత్సవం సంద ర్భంగా ఉత్తమఫీల్డ్ అసిస్టెంట్ అవార్డుకు ఎంపికచేశారు. ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలకు సంబంధించి ఇటు ప్రభుత్వం, అటు ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాలను అధిగమించేం దుకు తనవంతు కృషిచేశారు. ఈనేపథ్యంలోనే సూర్యనారా యణ ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్ అవార్డును అం దుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ సూర్యనారాయణకు ఉత్తమ క్షేత్ర సహాయకులు అవార్డు రావడంపట్ల మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి, ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ లు అల్లు అశోక్ కుమార్



నగిరెడ్డి ఆదినారా యణ, బూరి దాలి నాయుడు, శివ్వాల సత్యనారాయణ, మద్రాపు శంకర్రావు, బొడ్డాన శంకర్రావు, బలగ మల్లేశ్వరరావు, యేగి రెడ్డి పోలినాయుడు, తెర్లి చిన్నమ్మలు, జి దిలీప్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాస్వామ్య విజయానికి ఓటే మూలాధారం




<u>నరసన్నపేట జనవరి 25 మేజర్ న్యూస్:</u>
నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కళాశాల నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ప్రజాస్వామ్య విజయంలో ఓటే కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, నినాదాలు చేస్తూ ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రసాదరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకొని, ప్రలోభాలకు లొంగకుండా, విజ్ఞత, సేవా తత్పరత కలిగిన నాయకుడిని ఎన్నుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలు అనుగుణంగా ప్రజాస్వామ్య విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్యార్థులు నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కళాశాల అకాడమిక్ డైరెక్టర్ జి . వి జగన్నాథ రావు అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, పి .ఒ . పాగోటి .మోహనరావు, డి . కోటేశ్వరరావు ఎన్ . ఆనందరావు ,బి . రవీంద్ర, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేసిన ఎంపీడీ వో పైడితల్లి...**

**కార్యక్రమంలో మాట్లాడిన ఎంపిపి ఉరిటి రామారావు**

<u>గరుగుబిల్లి, జనవరి26, మేజర్ న్యూస్:</u>
మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల పరిషత్తు అభివృద్ధి కార్యా లయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికా రిని జి పైడితల్లిలు పతాకావిష్కరణ చేశారు. రావుపల్లి గ్రామంలోని గ్రామలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వ హించిన గణతంత్ర దినోత్సవ వేడు కల్లో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) పతాకావిష్కరణ చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశం లో ఎంపీపీ రామారావు మాట్లాడు తూ భారతరాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రతిఒక్కరూ పొందుతూ రాజ్యాంగానికి అనుగుణంగా నడు చుకోవాలని కోరారు. ఈకార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు, జనసేన పార్టీ నాయకులు బోను శివ, నగిరెడ్డి సింహాచలం, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఎన్ కులశేఖర్, గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్, డాకోజు సూర్యప్రభాకర్, జి దిలీప్ ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

<u>విశాఖపట్నం, జనవరి 26, మేజర్ న్యూస్ :</u>
వన్ టౌన్ బుజిపేట, శ్రీ కనక మహలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆవరణంలో



ఆదివారం 76 వ గణ తంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణదికారిణి కే. శోభారాణి చేతుల మీదుగా త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా శోభారాణి గణ తంత్ర దినోత్సవం గూర్చి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహనాధికారి కే. తిరుమలేశ్వర రావు, ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, సమీపంలో గల స్కూల్ విద్యార్థులు, సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు, కార్యక్రమం అనం తరం పిల్లలకు చాక్లెట్స్, అమ్మవారి ప్రసాదం పంపిణి చేశారు.

## నెల్లిమర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



<u>నెల్లిమర్ల, జనవరి 26, మేజర్ న్యూస్:</u>
నెల్లిమర్ల మండలం, నగరపంచాయతీలో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సుదర్శన రావు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద రామకృష్ణ రాజు, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ బి గణేష్, నగరపంచాయతీ కార్యాలయం వద్ద కమిషనర్ అప్పలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యాలయాల వద్ద విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంఇఓలు యు సూర్యనారాయణ మూర్తి, విజయ్ కుమార్, డిటిలు జగన్నాథం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈపీడీసీఎల్‌లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, జనవరి 26, మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిఎండి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని 11 సర్కిళ్ల లో ఉన్న సుమారు 76 లక్షల వినియోగదారులకు విద్యుత్ ను పంపిణీ చేసేందుకు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో నిరంతరాయంగా విద్యుత్ సేవలందిస్తూ.. విద్యుత్ ప్రసార మరియు పంపిణీ నష్టాలను తగ్గించుకొంటూ కేవలం 6 శాతం కంటే తక్కువగా నమోదు చేయడం ద్వారా దేశంలోని విద్యుత్ పంపిణీ సంస్థలన్నింటిలో ఉన్నత స్థానంలో నిలిచిందన్నారు. వ్యవసాయ రంగానికి 9 గంటల 3- ఫెజ్ విద్యుత్ సరఫరా చేయడం ద్వారా 3 లక్షల 35 వేల మంది రైతులు లబ్ది చేకూరుతుందన్నారు. సంస్థ పరిధిలోని 11 సర్కిళ్లలో 100% వ్యవసాయ ఫీడర్లకు పగటిపూట 9 గంటల వ్యవసాయ విద్యుత్ అందజేస్తున్నామన్నారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా 1 కిలోవాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్ల కు కు 60 వేల రూపాయలు, 3 కిలోవాట్ల కు 78 వేల రూపాయల చొప్పున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఏపీఈపీడీసీఎల్ ఈ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఇప్పటివరకు సుమారు 4500 సర్వీసులకు 16 మెగావాట్ల సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ల ఏర్పాటుచేసామన్నారు. ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ గిరిజన న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ద్వారా పీవీటీజీ గిరిజన ఆవాసాలకు విద్యుత్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసేందుకు రోడ్లు, రవాణా సదుపాయం లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, కండక్టర్, ఇతర సామాగ్రిని తరలించి విద్యుత్ సదుపాయం లేని 23 వేల ఇళ్ళకు, గిరిజన ప్రాంతాల్లోని సుమారు 13 వేల నాన్ పీవీటీజీ ఇళ్ళకు విద్యుత్ కనెక్షన్లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యుత్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసేందుకు అవకాశం లేని మరికొన్ని గిరిజన కుటుంబాలకు 50 వేల రూపాయల విలువ చేసే సోలార్ ప్లాంట్ స్టాండ్, ఫ్యాన్, చార్జింగ్ పాయింట్, 2 స్విచ్ బోర్డులు, 5 ఎల్ఈడి బల్బులను ఉచితంగా అందించామన్నారు. ఈ



సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ చూపించిన 120మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను సిఎండి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి. చంద్రం, డి.చంద్రం, వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.వి.రామకృష్ణప్రసాద్, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ బి.సత్యనారాయణ, సీజీఎంలు డి.సుమన్ కళ్యాణి, అచ్చి రవికుమార్, జె.శ్రీనివాసరావు, బి.అశోక్ కుమార్, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎస్.హరిబాబు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక సంబరాలు

## జాతీయ సమైక్యతను చాటిచెప్పిన చిన్నారుల నృత్యాలు

**పార్వతీపురం, జనవరి 26, మేజర్ న్యూస్ :**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు జాతీయ సమైక్యతను చాటి చెప్పాయి. పార్వతీపురం విద్యార్థులు చేసిన స్వాగతం... స్వాగతం శాస్త్రీయ స్వాగత నృత్య ప్రదర్శన ఆహుతులను అలరించింది. రింగ్ రింగ్ నరేన గీతానికి బద్దుమాసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అద్భుతం ఆకట్టుకోగా, జయహో గీతానికి సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భామిని కేజీబీవీ విద్యార్థులు ప్రదర్శించిన థింసా నృత్యం గిరిజన సంస్కృతిని ప్రతిబింబించగా, దేశ్ కీ రంగీల, వందేమాతరం గీతాలకు సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల



విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు జాతీయ సమైక్యతకు దర్పణంగా నిలిచాయి. జి.ఎల్.పురం కేజీబీవి విద్యార్థులు ప్రదర్శించిన జయహో గీతానికి చేసిన పిరమిడ్స్ అద్భుతం ఆహుతులను అలరించాయి.అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులకు, చిన్నారులకు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. మాధవ్ రెడ్డి,ఏఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, ట్రైకార్ కార్పొరేషన్ సంచాలకులు పువ్వల లావణ్య, కాపు కార్పొరేషన్ సంచాలకులు గండి రామి నాయుడు, కొప్పులవెలమ కార్పొరేషన్ సంచాలకులు గొట్టాపు వెంకట నాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణకు పద్మభూషణ్ తెలుగు సినిమా రంగానికే గౌరవం

## - ఎమ్మెల్యే రమణమూర్తి


**నరసన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలు సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలలో ఆంధ్రప్రదేశ్ నుండి కళల విభాగంలో సీనినటుడు లెజెండ్,హిందూ పురం శాసన సభ్యులు, నందమూరి నందమూరి బాలకృష్ణ పద్మభూషన్ అవార్డును ప్రకటించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తెలుగు సినిమా రంగానికి బాలకృష్ణ పద్మభూషణ్ తో గౌరవం లభించిందిఅని అన్నారు. నియోజకవర్గ ప్రజల తరుపున బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు. నటన అనేది ఓ ఉద్యోగంలా భావించకుండా ఓ కళగా ఆరాధించే నటుడు నందమూరి బాలకృష్ణ. అటు నటన, ఇటు రాజకీయాలు, మరో పక్క వైద్యరంగంలో సేవలు.. ఇలా ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పని చేస్తూ తెలుగు



చిత్ర పరిశ్రమకు విశేషసేవలు అందిస్తున్న బాలకృష్ణ కృషికి గుర్తింపుగా ఇప్పుడు పద్మభూషణ్ పురస్కారం లభించడంతో అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అప్పుడెప్పుడో 1960ల్లో ఎన్టీఆర్‌కు పద్మశ్రీ పురస్కారం లభించింది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ నందమూరి వంశానికి పద్మ పురస్కారం లభించడం ఇదే. ఐదు దశాబ్దాల బాలకృష్ణ నట జీవితంలో భారీ విజయాలే కాదు.. కొన్ని పరాజయాలూ ఉన్నాయి. అపజయానికి ఆయన ఎప్పుడూ కుంగిపోలేదు. విజయానికి దగ్గిర దారులు వెదుక్కుంటూ రాజీ పడలేదు. డైలాగ్ చెప్పడంలో బాలకృష్ణది ఒక ప్రత్యేక ఒరవడి. తండ్రి ఎన్టీఆర్‌ల బాలకృష్ణకు కూడా తెలుగు భాష అంటే ఎంతో గౌరవం. సినిమాల్లో తెలుగుదనం ఉట్టిపడే పదాలతో డైలాగులు చెప్పే బాలయ్య నిజజీవితంలో కూడా తన ఆహార్యం, అలవాట్లతో ప్రత్యేకంగా కనిపిస్తారు. క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు బాలకృష్ణ. అలాగే ఆయనది ముక్కుసూటితత్వం. నాన్చుడు వ్యవహారం ఆయనకు నచ్చదు. మనసులో ఏముందో అది బయటకు చెప్పడం, నిజాన్ని నిర్భయంగా వెల్లడించడం అలవాటు. ఆరు పదుల వయసులో కూడా ఎంతో చలాకీగా ఉంటూ యువ హీరోలకు గట్టి పోటీ ఇస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు, గోందు రామన్న, శిమ్మ చంద్రశేఖర్ , పంగ బావాజీ నాయుడు , రోనంకి కృష్ణం నాయుడు , బగ్గు అర్చన ,కత్తిరి వెంకటరమణ ,గొద్దు చిట్టిబాబు,కింజరాపు రామారావు ,ముఖ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల సొంత నిధులతో క్రీడా మైదానానికి శ్రీకారం

**పూసపాటిరేగ, జనవరి 26, మేజర్ న్యూస్:**
ఆ పంచాయతీలో ఒకప్పుడు మౌలిక వస్తలే కరువైన తరుణంలో తన సొంత సొమ్మును వెచ్చించి పక్కా రహదారులతో పాటు తాగునీటి వసతులు కల్పించడమే కాకుండా ఇంటింటి కొళాయిలు కూడా నిర్మించారు. తాజాగా యువతకు కూడా క్రీడా స్ఫూర్తిని కలిగించే విధంగా క్రీడా మైదానాన్ని నిర్మించాలన్న సంకల్పం ఆ సర్పంచ్ మదిలో మెలకడమే కాకుండా కార్యరూపానికి శ్రీకారం చుట్టారు. ఆయనే పూసపాటిరేగ మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీ సర్పంచ్ కోట్ల రఘు. సర్పంచ్ కోట్ల రఘు సర్పంచ్ కాకముందే పలు సేవా కార్యక్రమాలతో పాటు గ్రామ అభివృద్ధికి తన సొంత సొమ్మును వెచ్చించి అనేక ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడే తాగునీటి సమస్యను సైతం తన చేతి సొమ్ముతో బోర్లను వేయించి పైప్లైన్ ద్వారా ఇంటింటి కుళాయిలను వేసి అపర భగీరథుడుగా గుర్తింపు తీసుకువచ్చే కార్యక్రమాన్ని అప్పట్లోనే నిర్వహించారు. సర్పంచ్ అయ్యాక పంచాయితీ నిధులు చాలీచాలక పోవడంతో తన సొంత సొమ్ముతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజాభిమానాన్ని చూరగుంటున్న



ప్రస్తుత తరుణంలో తాజాగా తన సొంత సొమ్మును వెచ్చించి పంచాయతీలో ఉన్న యువతను క్రీడారంగంలో ప్రావీణ్యం సాధించాలన్న ఉద్దేశంతో క్రీడా ప్రాంగణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ పొలిమేరలో ఉన్న ఒక ఎకరా విస్తీర్ణం ఆక్రములకు గురవగా ఆ స్థలాన్ని ఖాళీ చేయించేందుకు స్థానికులతో సమావేశం అయ్యారు. ఖాళీ చేయించిన ఆ ఆక్రమణదారులకు సమీపంలో తన సొంత స్థలాలను ఇచ్చి దాతృత్వాన్ని కూడా చాటుకున్నారు. ఖాళీ చేయించిన ఆ స్థలంలో 20 అడుగుల లోతుగా ఉన్న ఆ స్థలాన్ని యాంత్రికరణ పరికరాలతో గ్రావెల్తో ఫిల్లింగ్ చేయించి క్రీడా ప్రాంగణాన్ని నిర్మించేందుకు సర్పంచ్ రఘు మరో అడుగు ముందుకు వేశారు. క్రీడా ప్రాంగణంలో సోలార్ లాంపులతో కూడిన లైట్లు, ప్రాంగణం చుట్టూ లోపల తో పాటు బయట కూడా సిమెంట్ తో కూడిన కుర్చీలు అమర్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ రఘు విలేకరులకు వివరించారు. మొత్తం మీద అన్ని హంగులతో కూడిన స్టేడియం గా తీర్చిదిద్దడమే తన ముందున్న ఉద్దేశమని ఇందుకుగాను రూ. 25 లక్షలు ఖర్చు అవుతుందని ప్రాథమిక అంచనా అయినప్పటికీ ఆ సొమ్మంతా తానే భరించనున్నట్లు సర్పంచ్ కోట్ల రఘు తెలిపారు.

# కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ చేసిన జాయింట్ కలెక్టర్

**పార్వతీపురం, జనవరి 26, మేజర్ న్యూస్ :**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక ఆదివారం జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం జాతీయ పతాకానికి వందన సమర్పణ చేసిన ఆమె పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి, సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పూసపాటిరేగ, జనవరి 26, మేజర్ న్యూస్:**
మండలంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తాడి గోవింద జాతీయ జెండాను ఎగరవేగా ఎస్సై దుర్గాప్రసాద్ సమక్షంలో తాసిల్దార్ గోవింద, రెవిన్యూ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. రాజ్యాంగం ఔనత్యం, రాజ్యాంగం రూపకల్పనకు అంబేద్కర్ వంటి



మహనీయుల స్ఫూర్తితో రాజ్యాంగం అమల్లోకి రావడంతో రాజ్యాంగానికి లోబడి సేవలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో రాధిక ఎంపీపీ మహంతి కళ్యాణి సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళ్యాణి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనకు దేశ నాయకులు రాజ్యాంగ ముసాయిదా ద్వారా తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎంపీపీ కళ్యాణి చేతుల మీదుగా మిఠాయిలు, పెన్నులు పంచి పెట్టారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి ఎస్సై దుర్గాప్రసాద్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రధానాచార్యులు అధ్యాపక బృందంతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు భారత రాజ్యాంగ విశిష్టత, దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ హనుమంతరావు అన్నారు. స్థానిక జపి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు ఉపాధ్యాయ బృందంతో కలిసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా వివరించారు. పూసపాటిరేగ సచివాలయంలో త్రివర్ణ పతాకాన్ని పంచాయతీ కార్యదర్శి రాంబాబు సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. మండలంలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల్లో కూడా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

# దేశ ఐక్యత సంకల్పమే భారత రాజ్యాంగం

## - మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు

**నరసన్నపేట జనవరి 26మేజర్ న్యూస్ :**
నరసన్నపేట మేజర్ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో కార్య నిర్వహణ అధికారి పి. ద్రాక్షాయిణి జాతీయ జెండా ఎగురవేశారు. ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. విభిన్న మతాలు, కులాలు, జాతులు, భాషలు, ఆచారాలు సాంప్రదాయాలు కలిగిన భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం గా ఐకమత్యంతో జీవించేందుకు అనుకూలంగా హక్కులు బాధ్యతలు పంచిపెట్టిన భారత రాజ్యాంగ నిర్మాతలు ముఖ్య ఆశయం దేశ ఐక్యత సంకల్పంమే అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీ ప్రపంచ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించి, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రూపొందించి, సర్వ సమానత్వభావనతో భారతదేశ సార్వభౌమాధికారాన్ని ప్రజలకు అందించిందని, రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను ప్రతి పౌరుడు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, మేజర్ పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజన రైతులకు రూ.10 లక్షల స్ప్రింకర్ యూనిట్లు పంపిణీ

**పార్వతీపురం, జనవరి 26, మేజర్ న్యూస్ :**
ఆం.ప్ర. సూక్ష్మ నీటిపారుదల సంస్థ మరియు ఐటీడిఏ భాగస్వామ్యంతో కురుపాం, జియ్యమ్మ వలస మండలాల్లోని 10 మంది గిరిజన రైతులకు రూ.10.05 లక్షల విలువ గల బిందు మరియు తుంపర్ల సేద్య పరికరాలను (డ్రిప్ మరియు స్ప్రింకర్స్)ఐటీడిఏ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదివారం ఉదయం ఐటిడిఏ కార్యాలయంలో పంపిణీ చేసారు. 2024 - 25 సం.లో సూక్ష్మ నీటిపారుదల పథకం కింద 1,800 హెక్టార్ల విస్తీర్ణంలో డ్రిప్ మరియు



స్ప్రింకర్స్ యూనిట్లను ఉద్యాన వ్యవసాయ రైతులకు రాయితీపై అందజేసేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా డ్రిప్ మరియు స్ప్రింకర్స్ యూనిట్స్ కలిగిన వాహనానికి పీఓ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఏపీ ఎంఐపీ, ఐటీడిఏ సౌజన్యంతో ఈ పథకం కింద 750 స్ప్రింకర్ల యూనిట్లను రాయితీపై గిరిజన రైతులకు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూక్ష్మ నీటిపారుదల అధికారి వి.రాధాకృష్ణ, ఐడిడిఏ ప్రోజెక్ట్ ఉద్యానవన శాఖాధికారి కె.మణి భూషణరావు, మండల సూక్ష్మ నీటిపారుదల అధికారి శాంతిస్వరూప్, డిసీఓ కిశోర్, ఇతర ఏపీఎంఐపి, ఐటిడిఏ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**నరసన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్:**
పోలాకి మండలం ఈదుల వలస మోడల్ పాఠశాల కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ప్రిన్సిపల్ పైడి ప్రవీణ్. భారత రాజ్యాంగంలో రాజ్యాంగ నిర్మాతలు ప్రజలకు స్వేచ్ఛపూరిత హక్కులతో కూడిన బాధ్యతలను అందజేశారని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను కాపాడాలని, పాలనా దిక్సూచి భారత రాజ్యాంగం అని అన్నారు. అనంతరము విద్యార్థులతో పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన ఆకట్టుకుంది.స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి డి, ఎం. నీలం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉత్తమ అధికారులుగా ఎంపీడీఓ, ఏఓ

నెల్లిమర్ల, జనవరి 26, మేజర్ న్యూస్:
నెల్లిమర్ల మండలం నుంచి ఇద్దరు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. ఉత్తమ ఎంపీడీఓగా రామకృష్ణ రాజు, ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా ఎం పూర్ణిమ, ఎంపికయ్యారు. విజయనగరం పోలీసు బ్యారక్స్



లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ చేతులు మీదుగా వీరికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

## ఉత్తమ వర్క్ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న భాస్కరరావు

**జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న భాస్కరరావు**

గరుగుబిల్లి, జనవరి26, మేజర్ న్యూస్:
విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల గృహ నిర్మాణ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మరిశర్ల భాస్కరరావు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్స్పెక్టర్ గా అవార్డును అందుకున్నారు.



మండల గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్ట ర్ గా పనిచేస్తున్న భాస్కర రావు సేవలను గుర్తించిన ఉన్నతాధి కారులు గణతంత్రదినోత్సవం సంద ర్భంగా ఉత్తమ వర్క్ ఇన్స్పెక్టర్ అవార్డుకు ఎంపికచేశారు. మండల గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి ఉన్నతాధికారులు అందజే సిన సూచనలు, సలహాలను ,పాటి స్తూ విధినిర్వహణలో చక్కని ప్రతిభ కనబరచడంతో భాస్కరరావుకు ఉత్తమ వర్క్ ఇన్స్పెక్టర్ అవార్డు వరించింది. ఈనేపథ్యంలోనే భాస్కరరావు ఉత్తమ వర్క్ ఇన్స్పెక్టర్ అవార్డును అందుకున్నారు. భాస్కర రావుకు ఉత్తమ వర్క్ ఇన్స్పెక్టర్ అవార్డు రావడంపట్ల మండల పరిష త్ అధ్యక్షులు ఉరిటి రామారావు, మండల పరిషత్ అభివృద్ధి అధి కారిని జి పైడితల్లి, గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వెంకటరావు, ఏ ఈ వంగపండు అఖిల్ నాయుడు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# నేటి నుండి శంబర సిరులు తల్లి సంబరం ప్రారంభం

**- భక్తకోటిని పరవశింపజేసే అమ్మవారి చరిత్ర - పెళ్లి పోలమాంబ గా అమ్మవారికి కీర్తి - నేడు పోలమాంబ తొలేళ్ల ఉత్సవం**





మక్కువ, జనవరి 27, మేజర్ న్యూస్ :
రాష్ట్ర గిరిజన జాతరగా జరగనున్న ఉత్తరాంధ్రల ఆరాధ్య దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర నేటి నుండి పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , శంబర గ్రామంలో నేటి నుండి ప్రారంభం కానునుంది. ఈ సందర్భంగా భక్తకోటికి పరవశింపజేసే శ్రీ పోలమాంబ అమ్మవారి చరిత్ర భక్తుల కోసం "సూర్య " అందిస్తున్న అమ్మవారి చరితం.గజపతుల ఆడపడుచు... విజయనగరం శ్రీ పైడిమాంబ తోబుట్టువు... భక్తకోటికి కొంగుబంగా రమైన సిరులు కురిపించే చల్లని తల్లి శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి చరిత్ర భక్తకోటిని పరవశింప చేస్తుంది. పెండ్లి పోలమాంబగా భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ పోలమాంబ అమ్మవారు పెండ్లి పోలమాంబగా అమ్మవారు కీర్తికెక్కారు. శ్రీ పోలమాంబ అమ్మవారికి వివాహం జరిగింది. వివాహ సమయములో తమ తల్లి భూమాతలో అంతర్ధానమైనారు. మూడున్నర దశాబ్దాల కిందటి చరిత్ర ఇది. స్వర్గీయ కుప్పిలి చిట్టిబాబు మాస్టరు రచించిన శ్రీ పోలమాంబ జీవిత చరిత్ర ఆధారంగా భక్తకోటికి అందిస్తున్న ఆద్యంత భరిత, భక్తి పరవసమైన శ్రీ పోలమాంబ చరిత్ర వినేందుకు ఎంతో ఆసక్తిగా ఉంటుంది.

**శీబిల్లిపెద్దవలస నుండి శంబర వలస వచ్చిన అమ్మవారి కుటుంబీకులు :**
శంబర గ్రామానికి సమీప గ్రామమైన శీబిల్లిపెద్దవలస గ్రామం నుంచి శంబర గ్రామం వలస వచ్చిన స్వర్గీయ జన్నిపేకాపు అప్పందొర , పోలమ్మ గిరిజన దంపతులకు జన్మించిన సంతానమే శ్రీ పోలమాంబ. మహాశక్తి స్వరూపిణి అయిన పోలమాంబ ఎంతో దేదీప్యమైన సౌందర్యం కలిగి ఉండెడిది. పువ్వు పుట్టగానే పరిమలించేదను అన్న చందంగా, దైవ స్వరూపి అయిన శ్రీ పోలమాంబ ఎన్నో మహిమలు కనబరిచింది. అమ్మ పుట్టినప్పటినుండి ఏనాడు పురుషుల కంట పడలేదు. కనీసం తమ సోదరులు కంట పడకుండా ఇంట్లోనే నాలుగు గోడల మధ్యనే గడిపేవారట. ఇంటిలో ఎవరికీ కనబడకుపోయినా, పనులన్నీ చురుగ్గా పూర్తి చేసేదట. పుట్టినప్పటి నుంచి పరుల కంట పడక పోవడంతో చూసేందుకు, చూడాలని ప్రజలు ఎంతగానో ఎదురుచూసే వారు. అయినా వారి ఆశ తీరలేదు. అమ్మవారు ఎవరి కంట పడేవారుకాదట.

**శ్రీ పోలమాంబ వివాహం :**
పెండ్లి పోలమ్మ గా పేరుగాంచిన శ్రీ పోలమాంబ వారికి యుక్త వయసు రావడంతో తల్లిదండ్రులు వివాహం కూడా నిశ్చయించారు. మహా శక్తి స్వరూపిణి అయిన పోలమాంబ వివాహం ఎంతో ఆసక్తిదాయకం. అమ్మ వారి వివాహ సమయంలో అత్తారింటికి వెళుతూ... మార్గమధ్యంలో భూగర్భంలో అంతర్ధానమయ్యారు. ఒక్క మారు అమ్మ వారి వివాహ చరిత్ర స్మరించుకుంటే... అమ్మవారికి యుక్త వయసు రాగానే తల్లిదండ్రులు అప్పందొర, పోలమ్మలు వివాహం చేయాలని సంకల్పించారు. ఈ నేపథ్యంలోనే ఈ గ్రామానికి సమీపంలో గల మోఖాస మామిడిపల్లి గ్రామానికి చెందిన కొండదొర కులస్తుల యువకునితో అమ్మ వారికి వివాహం నిశ్చయమైంది. వివాహం కుదుర్చుకున్న సమయంలో కూడా పోలమాంబ, పెండ్లి కుమారుని చూడక పోవడం విశేషం. అయితే పోలమాంబ వారు వివాహం చేసుకునేందుకు అంగీకరించలేదు. వివాహము కానిదే, పేరంటాలు కారని తల్లిదండ్రులతోపాటు కుల పెద్దలు తెలపడంతో ఆమె పెండ్లికి అంగీకరించారు. పోలమాంబ పుట్టినప్పటి నుండి ఎవరి కంటపడనందున, కనీసం వివాహ సమయంలోనైనా చూడవచ్చునని, అనేకమంది ఎదురుచూశారు. కానీ వారి కోరిక వివాహ సమయంలో కూడా నెరవేరలేదు.అమ్మ వారి వివాహ సమయంలో కూడా వరుడు పక్కన కూర్చునేందుకు కూడా అంగీకరింపలేదు. పెండ్లి కుమారుడుచే తాకిన పూలదండ ను... మాంగల్యాన్ని ముత్తయిదువుల చేత ఇంట్లోనే ఉంటూ ఎవరి కంట పడకుండా మెడలో వేయించుకున్నారు. వివాహతంతు పూర్తి అయిన తర్వాత అత్తవారింటికి భర్తతో కలిసి పల్లకిలో కూర్చున్నపుడైనా అమ్మవారిని చూడవచ్చని అనేకమంది ఎదురుచూశారు. కానీ ఆమె పల్లకిలో భర్త పక్కన కూర్చునుటకు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో భర్త గుర్రం పై ముందు వెళ్ళుచుండగా... ఆమె ఎవరికీ కనపడకుండా మెరుపు వేగంతో పల్లకిలోకి ఎక్కి తలుపులు మూసుకున్నారు. పోలమాంబకు తోడుగా తోటి పెండ్లికుమార్తె గా మేనత్త( ఆమే పెద పోలమాంబ )కూడా పల్లకిలో పోలమాంబకు తోడుగా వెళ్లారు.

**అమ్మవారు భూమిలో అంతర్ధానం :**
వివాహ సమయములో అమ్మవారు అత్తవారింటికి వెళ్లే క్రమంలో పల్లకిలో తమ మేనత్త తో సహా వెళుతూ... శంబర గ్రామానికి ఫర్లాంగు దూరంలో గల పోతునాయుడు చెరువు సమీపానికి చేరగానే పల్లకి దింపాలని, తమతోపాటు పల్లకిలో ఉన్న తమ మేనత్తను ఆజ్ఞాపించారు. ఆడ మరుగు నిమిత్తము ఏమోనని బోయలలు పల్లకి దింపి, దూరంగా పోయారు. శ్రీ పోలమాంబ పల్లకి దిగి సమీపములో గల దట్టంగా ఉన్న పొదల మాటుకు వెళ్లి తమకు దారిమ్మని తల్లి భూమాతను ప్రార్థించగా భూమి రెండుగా చీలేను. శ్రీ పోలమాంబ భూమిలో కంఠము వరకు అంతర్ధానం అయ్యారు. అయితే తనతో వచ్చిన మేనత్త, పోలమాంబ ఎప్పటికీ రాకపోవడంతో అనుమానముతో వెళ్ళి చూడసాగారు. అప్పటికే పోలమాంబ పైకి కంఠం వరకు కనిపించడంతో కొంత ఆశ్చర్యం వ్యక్తం చేసినా... పోలమాంబ మహిమలు చిన్ననాటి నుంచి తెలిసినందున ఆమె కూడా తనకు భూములో





దారిచ్చి, తమలో కలుపుకోవాలి మేనత్త, పోలమాంబ అమ్మవారిని ప్రార్థించెను. మేనత్త ప్రాధేయపడడంతో ఆమెను కూడా తమతో పాటు భూమిలో అంతర్లీనం చేసుకున్నారు. పల్లకి దిగిన పోలమాంబ తోపాటు, ఆమె మేనత్త కూడా పొదలమాటున వెళ్లి ఎప్పటికీ రాకపోవడంతో పల్లకి మోసే బోయలు వెతకగా... మేనత్త పూర్తిగా భూమిలో అంతర్లీన కాగా... పోలమాంబ వారి శిరస్సు బయటకు కనిపించ సాగారు. దీంతో బోయవారు ఆశ్చర్యం వ్యక్తం చేసి పోలమాంబ ను ప్రాధేయపడగా, మీరు ఆందోళన చెందవద్దు..! గుర్రం పై ముందు వెళుతున్న తన భర్తను తీసుకురావాలని బోయలను పోలమాంబ ఆజ్ఞాపించారు. మిగిలిన మరికొంతమంది బోయలు గ్రామానికి వెళ్లి తమ తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు, పిన్న లను తీసుకురావాలని ఆజ్ఞా పించెను. అమ్మవారి చెంతకు చేరిన తమ భర్తకు, మీకు ఈ దినమున వివాహము జరుగుతుంది. దిగులు చెందవద్దని భర్త కు తెలపగా... పోలమాంబ చెప్పిన విధంగానే వివాహము జరిగెను. ఇక తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పిన్నలు పరుగు... పరుగున అమ్మవారు అంతర్ధానమైంది చోటికి రాసాగారు. నేను మీ శంబర గ్రామానికి గ్రామ దేవత గా అవతరించు చున్నాను. ఇకమీదట భక్తిశ్రద్ధలతో నన్ను కొలిచి, ప్రతియేటా జాతర నిర్వహించుకోవాలని వారికి ఆజ్ఞాపించారు. అమ్మవారి ఆజ్ఞతో నాటి నుండి నేటి వరకు శ్రీ పోలమాంబను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో క్రమం తప్పకుండా ఏటా జాతర నిర్వహిస్తున్నారు. శ్రీ పోలమాంబకు వివాహము జరగడంతో ఆమెను పెండ్లి పోలమాంబ గా పిలుస్తారు. పోలమాంబ వారు భూములో అంతర్ధాన మైన చోటను వనం గుడి గా పిలుస్తారు. అమ్మవారి అంపకోత్సవము వనం గుడిలో జరుగుతుంది. జాతరలో భాగంగా 27 వ తేదీ సోమవారం తొలేళ్ల ఉత్సవం, 28 వ తేదీ మంగళవారం నాడు ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం, 29 వ తేదీ బుధవారం నాడు అమ్మవారి అంపకోత్సవం జరుగుతుంది.

**సమాచార శాఖ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**

## ఉప సంచాలకులు ఎస్.వి.రమణ

విశాఖపట్నం, జనవరి26, మేజర్ న్యూస్:
గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో ఆదివారం ఉదయం ఉప సంచాలకులు



ఎస్.వి.రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు. లిఈ కార్యక్రమంలో డివిజనల్ పౌరసంబంధాల అధికారి డి.నారయణ రావు, సహాయ పౌరసంబంధాల అధికారి వి.శ్రీనివాసరావు, యం.కిషోర్, సీనియర్ సహాయకులు వి.మాధవి, ఎవియస్ కె.వెంకటరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తెర్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

తె ర్లాం జనవరి 26( మేజర్ న్యూస్)
78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం తెర్లాం లో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం దగ్గర తాసిల్దార్ జి హేమంత్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందన స్వీకారం తీసుకున్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రేగి రాంబాబు పతాక ఆవిష్కరణ జరిపి గౌరవ వందనం స్వీకరించారు. అలాగే మండల విద్యాశాఖ అధికారి జై త్రినాధరావు పతాకావిష్కరణ జరిపి వందన స్వీకారం తీసుకున్నారు పోలీస్ కార్యాలయంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాగర్ కుమార్ పతాకావిష్కరణ జరిపి వందన స్వీకారం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఎంపీడీవో రేగి రాంబాబు ఎస్ఐ సాగర్ బాబు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు .అలాగే పలు పాఠశాలల దగ్గర కళాశాలలో వసతి గృహాలలో జాతీయ పతాకావిష్కరణ జరిపి ఆయా అధికారులు వందన స్వీకారం తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో అధికారులు అనధికారులు వీఆర్వోలు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



విశాఖపట్నం, జనవరి26, మేజర్ న్యూస్:
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విశాఖ జిల్లా కేంద్ర గ్రంథాలయ పాత స్వంత స్థలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్ సి హెచ్ వెంకట్రావు జాతీయ పతాకావిష్కరణ గావించి గౌరవవందన స్వీకరించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు అనంతరం కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమ ఫలాలు,స్వాతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చాయని అన్నారు. భారత దేశం జాతి గర్వించదగ్గ రోజని కొనియాడారు. గ్రంథాలయ సంస్థ తమ. స్వంత స్థలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ స్థలం తమ ఆధీనంలోనే ఉందని,త్వరలోనే నూతన భవనం నిర్మాణం చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఆడివివరం లైబ్రేరియన్ ఎన్ వి నరసింహం, మల్కాపురం లైబ్రేరియన్ వి.అజయ్ కుమార్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ లైబ్రేరియన్ గా అవార్డ్ అందుకోనున్న అనకాపల్లి లైబ్రేరియన్ కె.శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి.వి. రమణ (పెద గంట్యాడ),బి.వి.ఎస్ అప్పారావు(ఆనందపురం), ఎన్ వి నరసింహం (గోపాలపట్నం), బి.చంద్రకళ(గాజువాక), బి.కనకరాజు (గాందిగ్రాం), సిబ్బంది పద్మజ,పోలితల్లి, మహేష్, ఉమా మహేశ్వరరావు,గిరీష్, శ్రీను, మూర్తి,పైడిరాజు,యోగానంద,కృష్ణ, జ్యోతి,లక్ష్మణ్, అరుణ,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు సహాయ లైబ్రేరియన్ వర్మ స్వాగతం పలకగా,డిప్యూటీ లైబ్రేరియన్ పి వి ఎన్ రాజు వందన సమర్పణ చేశారు.విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

# దేశ ఔన్నత్యానికి రాజ్యాంగమే స్ఫూర్తి

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ :
76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి గౌరవప్రద స్థానం లభించడంలో భారత రాజ్యాంగామే ప్రధాన కారణమని, రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అనిర్వచనీయమైనదని ఎమ్మెల్యే అన్నారు. విభిన్న వర్గాలతో ఉన్న భారత సమాజం, లౌకిక రాజ్యంగా కలిసిమెలిసి జీవించే సమాజ నిర్మాణం భారత రాజ్యాంగంతో సాధ్యపడిందని, భారత రాజ్యాం గాన్ని రూపొందించి భారత ప్రజలందరికీ హక్కులు బాధ్యతలను పంచిన రాజ్యాంగ నిర్మాతల ఆశయాలతో పరిపాలన నేటి తరానికి అందించడంలో రాజ్యాంగం స్ఫూర్తిదాయకమని, రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.దేశ అభివృద్ధిలో సమ సమాజ నిర్మాణంలో భారత రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను కొనసాగించే బాధ్యత అందరి పైన ఉందని, దేశ ఔన్నత్యాన్ని కాపాడడంలో రాజ్యాంగం పాత్ర అమోఘమని ప్రశంసిస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో తహశీల్దార్ టీ. సత్యనారాయణ , సి ఐ, జె. శ్రీనివాసరావు ఎంపిడివో మధుసూదన రావు , కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణం నాయుడు,బగ్గు అర్చన, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు టిడిపి నాయకుల శిమ్మ చంద్రశేఖర్, శిమ్మ లక్ష్మణరావు , ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ అధికారులు,కూటమి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా**

## మనమంతా బాధ్యత తీసుకోవాలి

### ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

విశాఖపట్నం, జనవరి26, మేజర్ న్యూస్:
రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించేలా అధికారులు ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకొని సమన్వయంతో పనిచేసి అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు ఆదివారం ఆయన ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఎంపీడీవో కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు ముందుగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు గణతంత్ర వేడుకలు సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, యోగా, క్లాసికల్ డాన్స్, ఫోటో అండ్ పెయింటింగ్ ఎగ్జిబిషన్ ముగ్గులు, పాటలు వివిధ రకాల క్రీడల పోటీలు పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు వాటిలో గెలుపొందిన వారందరికీ




బహుమతులను ఆయన ప్రధానం చేశారు ఈ సందర్భంగా జడ్పిటిసి రామారావు, ఎంపీపీ భోగి గౌరీ, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు మరియు పలువురు మండల అధికారులు మాట్లాడుతూ గతంలో మండల ప్రజలను ఆకర్షించేలా ఈ విధమైన కార్యక్రమములను ఏ అధికారి కూడా చేయలేదని ఈ కార్యక్రమం వైభవంగా ఘనంగా నిర్వహించినందుకు మండల ప్రజల తరపున వారంతా ఎంపీడీవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంపిడిఓ చేతుల మీదుగా ముగడ గ్రామ గ్రీన్ అంబాసిడర్లు గతంలో విజయవాడలో వచ్చిన విపత్తులకు ప్రస్తుతం గ్రామములోవారు చేసిన సేవలకు గాను వారిని అభినందించి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు, మండల వైకాపా నాయకులు తెంటు మధుసూదనరావు, ఎం ఈ ఓ లు లక్ష్మణ దొర, రాజేశ్వరి, అడ్మిన్ ఆఫీసర్ శ్రీలక్ష్మి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జానకమ్మకు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ అంబేద్కర్



**పూసపాటిరేగ, జనవరి 26, మేజర్ న్యూస్:**
మండలంలోని పలువురు ఉద్యోగులకు రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లాస్థాయి పురస్కారాలు దక్కాయి. పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్స్ జానకమ్మ అందించిన సేవలు గాను పోలీస్ ప్యారేట్ గ్రౌండ్లో కలెక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా జానకమ్మ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా పూసపాటిరేగ పోస్టు సంవర్ధక అధికారి ఈశ్వర శ్రీనివాస్ జిల్లా స్థాయి పురస్కారం వరించగా ఆ పురస్కారాన్ని కలెక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న శేఖర్ జిల్లాస్థాయి పురస్కారానికి ఎంపిక అవగాహ పొడుస్తారాన్ని కలెక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కారాలు దక్కించుకున్న వారందరికీ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.

## కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకొన్న నీరజ



**కొత్తూరు జనవరి 25(మేజర్ న్యూస్):**
ప్రభుత్వ పాలన ఉత్తమ సేవలు అందించినందుకు కొత్తూరు యంపిడిఓ నీరజ ను ఉత్తమ యంపిడిఓ గా ఎంపిక చేస్తూ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్ననిల్ దినకర్ పుండ్కర్ అవార్డు ప్రధానం చేశారు. ఆమెని అభిందిస్తూ పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా రెవిన్యూ నుండి ఉత్తమ సేవలు అందించినందుకు మెట్టూరు బిట్ 2 వీఆర్వో వజ్జ



బాలకృష్ణ కు కలెక్టర్ అవార్డు అందజేశారు. దీనితో పాటు ప్రశంసా పత్రం అందజేశారు. కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డులు అందుకొన్నందుకు మండల పరిషత్ పర్యవేక్షకులు బివియస్ఆర్ ప్రసాదరావు, సిబ్బంది, మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, రెవిన్యూ సిబ్బంది అభినందించారు.

## వ్యాసరచనలో జిల్లాస్థాయి ద్వితీయ స్థానం..



**నరసన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్:**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి 99వ జన్మదిన వేడుకలలో భాగంగా గత అక్టోబర్ లో నిర్వహించిన ఎస్సె రైటింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన సి. హెచ్ కోమలి సత్య సాయి సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణరావు చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. జిల్లాస్థాయిలో బహుమతి కైవసం చేసుకున్న సిహెచ్ కోమలికి జోనల్ కన్వీనర్ వీవీఎస్ఎన్ మూర్తి , సమితి కన్వీనర్ ఎం ఎల్ నాయుడు, శ్రీమతి ఎం అమ్మాయమ్మ ,ఆర్.అప్పలస్వామి,ఎల్వి రమణ, ఫోటోజు నాగేశ్వరరావు, టీ సిహెచ్ జగ్గు నాయుడు ,ముద్దాడ గోపాలరావు, జామి రామచంద్రరావు ,కోరాడ గోవిందరావు , ఎల్ రత్నప్రభ ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఉత్తమ తహసిల్దార్ హేమంత్ కుమార్
## అవార్డు పట్ల పలువురు హర్షం

**తెర్లాం జనవరి 26 మేజర్ న్యూస్ :**
స్థానిక తహసిల్దార్ పనిచేస్తున్న జి హేమంత్ కుమార్ ఉత్తమ తహసిల్దార్ ఎంపిక పట్ల పలువురు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం పట్ల స్థానిక ఎంపీపీ ఎన్ ఉమాలక్ష్మి ఎంపీడీవో రేగి రాంబాబు ఎంఈఓ కే త్రినాధరావు ఎస్ఐ సాగర్ బాబు పలువురు అధికార అనధికారులు అభినందనలు అందజేశారు. సి ఎస్ డిటి స్వర్ణలత రెవెన్యూ ఉప తాసిల్దార్ గొంగాడ సత్యనారాయణ ఆర్ ఎం కృష్ణమూర్తి నాయుడు మండల సర్వేయర్ ఎం వెంకట రమణ రెవెన్యూ



అధికారులు సిబ్బంది మండల విఆర్ఓ సంఘ అధ్యక్షులు ముచ్చి తిరుపతిరావు మాజీ అధ్యక్షులు సువ్వాడ నరసింహనాయుడు కోశాధికారి లోచర్ల గణపతి విఆర్ఓ లు దుమ్మిద రాము సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఆయనకు హర్షం ప్రకటించారు.

# అధికారులకు ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రాలు

**అరకులోయ, జనవరి 26, మేజర్ న్యూస్:**
విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలు శాఖల అధికారులకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రాలను ఆదివారం అందజేశారు.విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి విశిష్ట సేవలు అందించిన స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ఎం.తాతబాబులు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపికై ప్రశంసా పత్రాల అందుకున్న నేపథ్యంలో వారికి గిరిజన ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల కార్య నిర్వాహకులు,పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, వివిధ గ్రామాల గిరిజన పెద్దలు అభినందించారు.ఇది ఇలా ఉండగా! మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, కళాశాలల్లో,పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాలను ఎగురవేశారు.అదేవిధంగా స్థానిక జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాచిపెంట.శాంతకుమారి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.



## హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**ఆమదాలవలస, జనవరి 26, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామానికి చెందిన వైయస్సార్ సీపీ కార్యకర్త గురుగుబెల్లి చంద్రయ్య ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీకి చెందిన కార్యకర్త హత్య గురికావడంతో మనస్సు కలిచి వేసిందని, ఎంతో బాధపడాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి హత్యలు పాల్పడటం హేయమైన, క్రూరమైన చర్యగా భావించాలన్నారు. ఇలాంటి దారుణాలు నియోజకవర్గంలో , జిల్లాలో ఎక్కడ పునరావృతం కాకుండా పోలీస్ శాఖ దోషులను ఎంతటివారైనా, రాజకీయ పలుకబడి ఉన్న ఇలాంటి చర్యలకు పాల్పడినవారిని నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చేసిన నేరానికి తగిన విధంగా శిక్ష పడేటట్లు పోలీసులు చేయాలని డిమాండ్ చేశారు.

## బాడంగిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**బాడంగి, జనవరి 26, మేజర్ న్యూస్:**
మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ఆదివారం 76వగణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు బాడంగి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ జె తారకేశ్వరరావు ఆధ్వర్యంలో ఎరుకల పాకలు గ్రామంలో ఎంపిటిసి పాలవలస గౌరు సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో బాడంగి కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ గొట్టాపు హరిత ఆధ్వర్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కే యం పి నారాయణ రావు ఆధ్వర్యంలోబాడంగి జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ విజయ్ కుమారి ఎన్ ఎస్ ఎస్ పిఓ సూర్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు భారత స్వాతంత్ర్య సాధనలో,రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర వహించిన జాతీయ నాయకుల సేవలను వారంతా కొనియాడారు పలు సాంఘిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## మంచినీటి ట్యాంకు పరిశుభ్రం

**ఆమదాలవలస రూరల్, జనవరి 26, మేజర్ న్యూస్**
ఆమదాలవలస కట్యాచార్యులపేట, హనుమంతపురం గ్రామాల్లో గల రక్షిత మంచినీటి పథకం ట్యాంకును ఆదివారం క్లోరినేషన్ చేశారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు క్లోరినేషన్ చేయడం జరిగిందని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. రానున్న వేసవికాలం దృశ్య ప్రజలందరూ మంచినీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మంచి నీటిని క్లోరినేషన్ చేయడం వలన ఆరోగ్యవంతంగా జీవించవచ్చునన్నారు. పరిసరాల పరిశుభ్రతకు పంచాయతీ పరిధిలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వచ్ఛమైన పంచాయతీగా తయారు చేసేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రతగా ఉంచేందుకు నివాసితులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు జేఎల్ఎం ధర్మారావుకు ప్రశంసా పత్రం

**ఆమదాలవలస రూరల్, జనవరి 26, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం తోటాడ గ్రామ సచివాలయానికి చెందిన జేఎల్ఎం గ్రేడ్-2 లైన్ మాన్ ధర్మారావు కు ఉత్తమ అవార్డు లభించింది. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ ఈ చేతులు మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని ఎలక్ట్రికల్ రూరల్ సెక్షన్ ఏఈ రవికుమార్ అన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వినియోగదారులకు అన్నివేళలా సక్రమంగా సేవలు అందజేయాలని అన్నారు. ఈ గుర్తింపు పొందిన జేఎల్ఎం ధర్మారావుని ఈఈ యోగేశ్వరరావు, డి ఈ రవికుమార్, ఏ ఈ రవికుమార్, తోటి సిబ్బంది అభినందించారు.



## ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి
### ఎమ్మెల్యే మత్స్యలింగం పిలుపు



**అరకులోయ, జనవరి26, మేజర్ న్యూస్**
భారతదేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం పిలుపునిచ్చారు.స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు.దేశ పౌరులు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా రాజ్యాంగం అమలులోకి వచ్చిందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీనవర్గాలకు సంక్రమించిన హక్కులు, చట్టాలను కాపాడుకోవడమే కాకుండా బాధ్యతగా మసలుకుంటూ దేశభక్తిని చాటి చెప్పాలని రేగం. మత్స్యలింగం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు, జడ్పిటిసి శెట్టి.రోషిణి,అరకులోయ,పెదలబుడు ఎంపీటీసీలు దురియా.ఆనంద్ కుమార్,సమర్ధి. శత్రుగుణ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్, జన్ని.నరసింహమూర్తి,స్వాబి.రామ్మూర్తి,జన్ని. అర్జున్,పద్మనాభం,స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ కేంద్రీకృత ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్బీ.దయానిధి, పాఠశాల ఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపతహసిల్దార్ గోంగాడకు చిరు సత్కారం

**తెర్లా జనవరి 26 (మేజర్ న్యూస్)**
స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆదివారం ఉప తాసిల్దార్ గొంగాడ సత్యనారాయణకు మండల విఆర్వోలు సంఘం చిరు సత్కారాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా తాసిల్దార్ జి హేమంత్ కుమార్ చేతుల మీదుగా గొంగాడ సత్యనారాయణ ను దుస్సాలువ తో కప్పి పుష్పగుచ్ఛమిచ్చి సన్మాన సత్కారాన్ని జరిపించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇటీవల కార్యాలయాన్ని బాగువేత కార్యక్రమంలో ప్రముఖ పాత్ర వహించిన సత్యనారాయణ సేవలు అమోఘమని ఆయన అభివర్ణించారు. అదేవిధంగా అధ్యక్షుడు ముచ్చు తిరుపతిరావు మాట్లాడుతూ ఉపతహసిల్దార్ గొంగాడ సత్యనారాయణ కృషిని అభినందించారు. అలాగే మాజీ అధ్యక్షుడు సువ్వాడ నరసింహా నాయుడు హెచ్ డి టి సత్యనారాయణ సేవలను కొనియాడారు .కార్యక్రమంలో వీరితోపాటు ఆర్ ఐ ఎం కృష్ణమూర్తి నాయుడు సర్వేయర్ వెంకటరమణ రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు లోచర్ల గణపతి రాము ఆమిటి శ్రీనివాసరావు శకుంతల పలువురు వీఆర్వోలు వీఆర్ఏలు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు .



## ఉత్తమ సేవ పత్రం అందుకున్న స్పెషల్ బ్రాంచ్ పీసీ సతీష్ కుమార్

**కురుపాం, మేజర్ న్యూస్ జనవరి 26.**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా జిల్లా పోలీస్ స్పెషల్ బ్రాంచ్ కు సంబంధించిన పిసి నంబర్ 421 తంగుడు సతీష్ కుమార్ మన్యం జిల్లా స్పెషల్ బ్రాంచ్లో పనిచేస్తూ విధి నిర్వహణలో అంకిత భావంతో నడుస్తూ పోలీస్ అధికారులు ప్రజలు మనల్ని ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటూ అందరికీ ఆదర్శనీయంగా నిలుస్తున్న స్పెషల్ బ్రాంచ్ సతీష్ కుమార్ కు ఉత్తమ సేవా అవార్డు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా అందుకున్నారు ప్రశంస పత్రం అందుకోవడంతో పలువురు అభిమానులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.



## కేరళ స్కూల్ లో రిపబ్లిక్ డే వేడుకలు

**సరుబుజ్జిలి, జనవరి 26, మేజర్ న్యూస్**
సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామంలో గల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ బెవర హరినారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కాలి అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తెలిపారు. భారత రాజ్యాంగం మనందరికీ అందించిన ప్రాథమిక హక్కులను గుర్తించుకుంటూనే రాజ్యాంగం నిర్దేశించిన విధులను కూడా ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఎందరో మహానుభావులు త్యాగ ఫలమే ఈ వేడుకలుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో స్కూల్ ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చిలకపాలెం నుంచి రావాడ

**రామభద్రపురం, జనవరి 26, మేజర్ న్యూస్:**
రామభద్రపురం వరకు నాలుగు లైను రోడ్లు మంజూరు విజయనగరం జిల్లా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు రామభద్రపురం మేజర్ న్యూస్ చిలకపాలెం జంక్ష. రాజాంరామభద్రపురం మీదగా కొమరాడు మండలం రావాడ రామభద్రపురం వరకు నాలుగు రోడ్లు నిర్మించడానికి డి పి ఆర్ సిద్ధమైనట్లు విజయనగరం ఎంపీ కలిసెట్టి



అప్పలనాయుడు తెలిపారు ఈ మేరకు ఆదివారం బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి ఈ రహదారి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని ఉద్దేశంతో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కర్ తో చర్చించి ఈ హైవే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరామని అన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుంచి హైవే శాఖ అధికారులు కు ఫ్యూజ్ బుల్లెట్ వచ్చిందని వచ్చే ఏడాది బడ్జెట్లో నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు అలాగే విజయనగరం నుంచి నెల్లిమర్ల పాలకొండ రోడ్డు తో పాటు రామ్ తీర్థాలు నుంచి వయా రణస్థలం వరకు కొత్త రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదన సిద్ధం చేస్తామని అన్నారు అలాగే విజయనగరం పార్లమెంట్లో నెలకొన్న సమస్యలను గుర్తించమని ప్రాధాన్యత పరంగా పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు ముఖ్యంగా బొబ్బిలి గోత్ సెంటర్ పరిశ్రమ నెల కోల్ప డానికివంతు కృషి చేస్తానని తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమస్యలు పై దుష్టు సారించామని ఇందులో భాగంగాగ్రామపంచాయతీలో సిమెంట్ రోడ్లు కాలువలు జోరుగా సాగుతున్నాయని తెలిపారు పీహెచ్ పెన్షన్లు ఉంటాయని తెలిపారు ఆయన వెంటతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి చింతల రామకృష్ణ కోటసిర్లాంసర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు తెలుగుదేశం నాయకులు బేవర సీతారాం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు తెలుగుదేశం నాయకులు చింతల చిన్నమ్మ తల్లి నీటి సంఘ అధ్యక్షులు పూడిరామునాయుడు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న ఎంపీడీవో రామకృష్ణ

బాడంగి, జనవరి 26, మేజర్ న్యూస్:
బాడంగి ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఉత్తమ అధికారి అవార్డును ఆదివారం విజయనగరం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ చేతులు మీదుగా అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను



పెంచిందని అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి బాడంగి మండలంను అభివృద్ధిలో విజయనగరం జిల్లాకు తద్వారా రాష్ట్రానికి ఆదర్శంగా ఉండేటట్లు కృషి చేస్తానని ఆయన అన్నారు జిల్లా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న ఎంపీడీవో రామకృష్ణకు టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవి బాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు, జడ్పిటిసి రామారావు , ఎంపీపీ భోగి గౌరీ, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి, మండల వైకాపా నాయకులు తెంటు మధుసూధనరావు మరియు మండలంలోని వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్ కు చెందిన అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఎంపీడీవో రామకృష్ణ చేసిన సేవలకు గుర్తింపు ఈ అవార్డు అని వారంతా అన్నారు బాడంగి మండలం అభివృద్ధికి ఆయన మరింత సేవ చేసి మరిన్ని అవార్డులు అందుకోవాలని వారంతా ఆకాంక్షించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన

బొబ్బిలిరూరల్, జనవరి 26:మేజర్ న్యూస్:
76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని బొబ్బిలి ఎమ్మార్వో కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ మేరకు చిన్నారులు జాతీయ గీతం



ఆలపించగా, వారికి ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మిఠాయి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీను, గున్నతోటవలస సర్పంచ్ ఈశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు నంబియార్ వేణుగోపాల రావు, నంది హరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. అనంతరం, గొల్లపల్లి 12వ వార్డు యూత్ ఆధ్వర్యంలో కోనేరు గట్టుపై ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని, నూతనంగా నిర్మించిన లిశ్రీ దాడితల్లి క్రీడా ప్రాంగణంలి (వాకింగ్ ట్రాక్, వ్యాయామ పరికరాలను మరియు పిల్లల ప్లే ఏరియా) ప్రారంభించారు..అలాగే, 12వ వార్డు ఎగువ వీధిలో ప్రజల నీటి సమస్యను గురించి గతంలో ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడంతో, గౌరవ ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన గారు మున్సిపల్ అధికారులతో మాట్లాడి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసి ప్రారంభించారు.

## జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి..
### రాష్ట్ర విప్ తోయక జగధీశ్వరి



కురుపాం , మేజర్ న్యూస్ జనవరి 26.
రాష్ట్ర ప్రభుత్వం నేడు కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ను నియోజకవర్గంలో నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విప్ ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి కోరారు. ఆదివారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ను అర్హులైన ప్రతి ఒక్కరూ హాజరై అవకాశం సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్ ,కన్వీనర్ కొండయ్య ,నాయకులు రామకృష్ణ ,సుకేష్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పట్టణ సిఐ సతీష్ కుమార్

బొబ్బిలి, జనవరి 26: మేజర్ న్యూస్:
76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం విజయనగరం లో కలెక్టర్ శ్రీ అంబేద్కర్ మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు ను బొబ్బిలి పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ అందుకున్నారు. ఈయన కు అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, జనవరి 26: మేజర్ న్యూస్:
భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం బొబ్బిలి పట్టణంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బొబ్బిలి మాజీ శాసన సభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలుతో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ ప్రజలందరికీ ముందుగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటి 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మన భారతదేశం అమలులోకి వచ్చిన రోజున ప్రతీ ఏటా జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలు చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనకంటూ ప్రత్యేక రాజ్యాంగం ఉండాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారు రెండేళ్ల కాల వ్యవధిలో భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. కుల,మత,బేధాలు లేకుండా ప్రజలుస్వయంగా తమ పాలకులను ఎన్నుకునే హక్కును రాజ్యాంగం మనందరికి కల్పించింది అన్నారు. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడి దీంతో దేశానికి పూర్తి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, ఎంపిపి శంభంగి లక్ష్మి, పట్టణ పార్టీ సమన్వయకర్త చోడిగంజి రమేష్ నాయుడు,మండల పార్టీ సమన్వయకర్త దామోదర్, వైస్ చైర్మన్ గొలగాన రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనాభి వృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**ఘనంగా జరిగిన ఘనతంత్ర వేడుకలు.. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యస్వంత్ కుమారెడ్డి**





సీతంపేట జనవరి 26మేజర్ న్యూస్
గిరిజనులుకు ఆర్థిక, విద్యా వైద్య రంగాలతో పాటు రోడ్లు నిర్మాణాలుకు ఐటీడీఏ ద్వారా విశేష కృషి జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్ కుమారెడ్డి స్పష్టం చేశారు. 76వ గణ తంత్ర వేడుకలు ఆదివారం ఐటీడీఏ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. తొలత జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్, విద్యార్థిని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. తదుపరి సభ నుద్దేశించి ఐటీడీఏ ప్రగతిని వివరించారు. 47ఆశ్రమ పాఠశాలు, 191జి పీ ఎస్ లు ద్వారా 20374మంది గిరిజన బాలికలు చదువు తున్నారన్నారు. జాతీయ గౌరవ దివాస్ 2024 తమ విద్యార్థులు అల్ రౌండ్ విజతలుగా నిలిచారని గుర్తు చేశారు. ఏకలవ్య మెలియాపుట్టిమౌలిక సదుపాయాలు కొరకు 260లక్షలు మంజూరు అయ్యిందన్నారు.. 11400విద్యార్థిని విద్యార్థులకు కోటి 82లక్షలు పరుపులు కోసం ప్రతిపదించామని పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. గర్భిణీ లుకొరకు వసతి గృ,హం, సికిల్ సెలిమియా 84మందికి పెన్షన్ కోసం ప్రతి ప్రదతి పాదించామన్నారు. 21ప్రాథమిక ఆసుపత్రుల మౌలిక సదుపాయాలుకు 6.48లక్షలు మంజూరు అయ్యిందన్నారు అత్యధిక దిగుబడి కొరకు మారిషన్ రకం పైనాపిల్ మొక్కలు గిరిజన రైతులకు అందించామన్నారు 2.69కోట్లతో ఆయిల్ ఇంజిన్లు, పవర్ టిల్లర్స్, మినిట్రాక్టర్స్ వంటి యాంత్రి కరణ పరికరాలు అందిస్తామన్నారు. 11885.69కోట్లతో రోడ్స్ 50రోడ్స్ మంజూరు కాగా, మరో 70రోడ్స్ కు 5192.50లక్షలుతో మంజూరు ఐయినట్టు పీఓ స్పష్టం చేశారు. ఇల్లు లేని నిరుపేద గిరిజనులకు 9698.62లక్షలుతో 4058ఇల్లు మంజూరు ఐ యినాయి. ఐదు వసతి గృహాలుకు ఒక్కొక్కదానికి 230 లక్షలు మంజూరు అయ్యిందన్నారు. పీసా చట్ట ఎన్నికలు పూర్తి చేసామన్నారు. టూరిజంకి సంబంధించి ఇప్పటికే ఆదలి వ్యూ పాయింట్, ఎన్ టి ఆర్ అడ్వాంచంచర్ పార్కు టూరిస్తుల ఆదరణ పొందుతున్నాయన్నారు. గోకులాలు నిర్మానాలు , సిడిపి నిధులు తో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని ఐటీడీ ఏ పీఓ యశ్వంత కుమార్ రెడ్డి నివేదికను వినిపించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసాపత్రాలును అందించారు. పాలకొండ డి ఎస్ పీ రాంబాబు, ఎస్ ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో బందోబస్త్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో ఏ పీఓ చిన్నబాబు, డిడి అన్నదోరా పి హెచ్ ఓ వెంకటి గణేష్, ఈ ఈ రామాదేవి, డి ఈ ఈ సింహాచలం,సిడిపిఓ రంగలక్ష్మి ఎంపిడిఓ గీతాంజలి, ఏ టి డబ్ల్యూ ఓ మంగవేణి, శ్రీనివాస్ రావు తదితర అధికారులంతా పాల్గొన్నారు. ఐటి డి ఏ చరిత్ర లోనే 450మందికి అవార్డు లు ప్రకటించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఆమదాలవలస, జనవరి 26, మేజర్ న్యూస్
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల వద్ద మువ్వన్నెల జెండా ఎగరవేసి రిపబ్లిక్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కోర్టు వద్ద బారసోసియేషన్ అధ్యక్షురాలు కనితి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్. మణి జాతీయ పతాకం ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పురపాలక సంఘం కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎం.డి.ఓ. రోణంకి వెంకటరావు, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో ఎస్. రాంబాబు, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ పి. సత్యనారాయణ, గ్రామ సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## బొబ్బిలి బిజెపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు
### పాల్గొన్న బిజెపి కన్వీనర్ మరిశర్ల

బొబ్బిలి, జనవరి 26: మేజర్ న్యూస్:
బొబ్బిలి బిజెపి కార్యంలో ఆదివారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం జాతీయ జెండాను బిజెపి కన్వీనర్ మరిశర్ల రామారావు నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు ప్రజలందరికీ తెలిపారు భారతదేశ గొప్పతనాన్ని సంస్కృతిక వారసత్వం దేశ పురోగతి విలువలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు బిజెపి టౌన్ అధ్యక్షరాలు నీలిమ చౌదరి మరియు రవి చక్రవర్తి నియోజకవర్గ కార్యకర్తలు సభ్యులు పిల్లలు ప్రజలు పాల్గొన్నారు.



## దేశప్రగతిలో ప్రతి ఒక్కరు పాల్గోనాలి: ఎంపీపీ గేదెల

లక్కవరపుకోట, జనవరి 26:మేజర్ న్యూస్:
మండలములో 76 వ గణతంత్ర దినోత్సవాలు ఆదివారం ఎంపీడీఓ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీఓ అప్పారావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొని జెండాకి గౌరవ వందనము చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతా 1947 స్వాతంత్యం ఎందరో త్యాగాలతో వచ్చింది అని అప్పటి నుంచి మనదేశాన్ని మనం పాలించుకునే విధీ విధానాల కోసం రాజ్యాంగ పరిషత్ ఆధ్వర్యములో రాజ్యాంగ కమిటీ ఏర్పాటు చేయగా డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఆధ్వర్యములో రాజ్యాంగ సిద్ధం అయి పార్లమెంటులో ఆమోదం పొందిన రోజునే జనవరి 26 న మనదేశాన్నీ ప్రజాస్వామ్య సర్వసత్తాక సార్వభౌమా లౌకికీక ఘనతంత్ర దేశంగా ప్రకటించుకున్నామని అందుకే ప్రతి ఏడాది ఈ పండగ జరుపుకుని మన దేశం ఇంత వరకు ఎంత ప్రగతిని సాధించింది అనేది ప్రపంచానికి



చాటి చెబుతున్నామని దేశం అభివృద్ధి చెందాలి అంటే అందరూ చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు యువుతే దెస భవిష్యత్తుకు మూలాధారం అని యువత మంచిమార్గం లో పయనిస్తూ దేశ భక్తిని కలిగి దేశకీర్తిని పెంచేలా మంచి ఆలోచనలు చేయాలి అన్నారు దేశం మనకి ఏమి ఇచ్చింది అనే కంటే దేశానికీ మనము ఏమి ఇచ్చాము అనే ఆలోచనకూడా పౌరుల్లో ఉండాలి అన్నారు ఈ కార్యక్రమము లో ఈ ఓ ఆర్ డి కుమార్ ఎం ఈ ఓ కూర్మారావు ఇతర సిబ్బంది కే జి బి వి పాఠశాల విద్యార్థినీలు పాల్గొన్నారు అలాగే కొట్యాడ ఉన్నత పాఠశాల లో ఎచ్ ఎం పద్మావతి ఆధ్వర్యములో జరిగిన గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ కొట్యాడ దేవి పాల్గొన్నారు జమ్మదేవి పేట మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ ఆధ్వర్యములో వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

రామభద్రపురం, జనవరి 26, మేజర్ న్యూస్:
మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏవో సన్యాసిరావు జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగం వల్ల భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆ తర్వాత బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన





1950లో రాజ్యాంగం రూపొందించి పరిపాలన సాగుతుందని అన్నారు ముఖ్యంగా విద్యార్థులు విద్యుత్ తో పాటు వినయం కూడా అలవర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అప్పికొండ సరస్వతమ్మ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపు శ్రీరామ నాయుడు ఎం యు ఓ తిరుమల ప్రసాద్ ఏపీవో గొలగన్ త్రిరునాథరావు టైపిస్టు సంతోష్ చిట్టూరి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆకుల సులోచనరాణి జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా పోలీసు వందనం స్వీకరించారు రామభద్రపురం పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను సభ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు జాతీయ జెండాను ఎగరవేశారు పాత రేగ జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు జాతీయ జెండాను ఎగరవేశారు విద్యార్థులకు ఆటలు పోటీలునిర్వహించి బహుమతులు అందజేశారు వాడ వాడలఘనంగా నిర్వహించారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

లక్కవరపుకోట, జనవరి 26, మేజర్ న్యూస్:
మండల కేంద్రం లో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ ప్రసాదరావు మువ్వనెల జెండా ఎగురవేసి జెండాకు వందన సమర్పణ చేసారు ఈ సందర్భంగా కె జి బి వి పాఠశాల విద్యార్థినీలు జాతీయ జీతాలను ఆలపించారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా బ్రిటీష్ ప్రభుత్వ పాలన అంతం అయ్యి 1947 న స్వాతంత్ర్యాన్ని పొందిన మనము మన పాలన మనం చేసుకునేందుకు రాజ్యాంగాన్ని రచింపచేసుకుని గణతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్నామని ఈ సందర్భాంగానే జనవరి 26 న ఈ జెండా పండగ నిర్వంహించుకుని దేశం కోసం అమరులు అయిన వారిని తలచుకుని నివాలులు అర్పించడము తో పాటు మనం సాధించిన దేశప్రగతిని ప్రపంచ దేశాలకి చాటి చెబుతున్నామన్నారు ఈ కార్యక్రమము లో డి టి రమేష్ ఎల్ కోట పోలిసులు వి ఆర్ ఓ లు ఆర్ ఐ సన్యాసిరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ అవార్డు అందుకున్న ఉపాధి ఏపీవో



మెలియాపుట్టి. జనవరి 26. మేజర్ న్యూస్ :
మెలియాపుట్టి మండల ఉపాధి ఏపీఓగా పనిచేస్తున్న టి. రవి ఉత్తమ సేవ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా సీతంపేట ఐటీడీఏ పీవో యశ్వంత్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం సీతంపేటలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించినందుకు ఈ అవార్డు ఆయనకు దక్కిందన్నారు. అవార్డు అందుకున్న ఏపీఓ కి ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, ఉపాధి సిబ్బంది, అధికారులు ,నాయకులు అభినందనలు తెలిపారు.

## తిరుపతిరావుకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు

కొత్తూరు, జనవరి 26(మేజర్ న్యూస్):
మండలం లోని పారాపురం సచివాలయ సర్వేయర్ అల్లు తిరుపతి రావుకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు క్రింద ఎంపికయ్యారు తిరుపతిరావు రీ సర్వేలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు ఈ అవార్డు కు ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో తహసీల్దార్ రవిచంద్ర చేతుల మీదుగా తిరుపతిరావు అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డు కు ఎంపికైనందున తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.





## పశుసంపద పరిరక్షణకు
# వైద్య శిబిరాలు డాక్టర్ గాయత్రి

**లక్కవరపుకోట, జనవరి 26, మేజర్ న్యూస్:**
పశుసంపద పరిరక్షణకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎల్ కోట ట పశువైద్యాధికారిని కె గాయత్రీ తెలిపారు. లక్కవరపుకోట సీతారాంపురం లో ఆదివారం న నిర్వహించిన శిబిరంలో వివిధ పశువులకు గర్భకోస చికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, కృత్రిమ గర్భాదారణ మందులు ఉచితంగా అందజేశారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఈ నెల 14 నుంచి 30 వరకు ఈ శిబిరాలు



నిర్వహిస్తామని ప్రతి గ్రామం ఏర్పాటు చేసే శిబిరాలకు పాడి రైతులు పశువులను తీసుక వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందజేస్తామన్నారు. ఉపాధిహామి పథకం ద్వారా రాయితీపై అందజేస్తున్న గోకులాల నిర్మాణాలు శతశాతం నిర్మాణాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బహువార్షిక పశుగ్రాసాల సాగుకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశ వైద్య సిబ్బంది, రైతులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నిర్వహించిన
# 76వ గణతంత్ర దినోత్సవం

**సారవకోట, జనవరి 26, మేజర్ న్యూస్:**
సారవకోట ఎంపీడీవో కార్యాలయం తహసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ తహసిల్దార్ కే విజయలక్ష్మి ఎస్సై బి అనిల్ కుమార్ జాతీయ జండా పతావిష్కరణ చేసి సెల్యూట్ చేయించారు జాతీయగీతం విద్యార్థులతో పాడించారు మండల పరిష త్ ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ టంగుటూరి ప్రకాశం



పంతులు విగ్రహాలకు పూలమాలలు వేశారు అనంతరం స్వాతంత్రం రాకముందు భారతదేశం లో జరిగిన సంఘటనలు రాజ్యాంగం గురించి భారతదేశ కోసం పోరాడిన త్యాగ మూర్తులు దేశభక్తి నాయకులు గురించి వివరించారు విద్యార్థులకు మిఠాయిలు పెన్నులు పంపిణీ చేశారుఅనంతరం విధులు సక్రమంగా నిర్వహించిన సారవకోట పంచాయతీ కార్యదర్శి బి లక్ష్మి చీడిపూడి డిజిటల్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు మండల పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ గ విధులు నిర్వహించిన బాలరాజు ఎంజిఎన్ ఆర్ ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కళ్యాణి ఇదే శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరిగుంట జి రాజారావు ఐదుగురుకు ఎంపీపీ కూర్మి నాయుడు మండల ప్రత్యేక అధికారి వైద్యులు ఎం లోకనాథం ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎంవి రమణ విశ్రాంత ఏపిఓ సత్యమూర్తి మండల స్థాయి అధికారులు పాల్గొని జయప్రదం చేశారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణి

**సంతబొమ్మాళి, జనవరి 26,మేజర్ న్యూస్:**
డి ఎస్ రెడ్డి 112 జయంతి సందర్బంగా జనవరి 26 న నౌపడ సాల్ట్ ఇండస్ట్రీ పరిధి లో గల సందిపేట,రాజపురం, మూలపేట, జగన్నాధపురం, నౌపడ, సీతానగరం, డి ఎస్ రెడ్డి ఫౌండేషన్ అధినేత దుక్క భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణి చేశారు. ఉప్పు కార్మికుల సంక్షేమనికి పలు కార్యక్రమాలు చేస్తున్నామని, అందులో భాగంగా నేత్ర పరీక్షలు, మెడికల్ క్యాంప్స్ అవసరమైన చోట కల్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమం లో దుక్క చంద్రారెడ్డి, సరోజనమ్మ, శ్రీనివాస్, సాహు రామారావు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞానజ్యోతి విద్యార్థులచే
## 500 మీటర్ల జాతీయ జెండా
# ఊరేగింపు

**నరసన్నపేట జనవరి 26 మేజర్ న్యూస్ :**
నరసన్నపేటలోని శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేసిన మేనేజ్మెంట్ సభ్యులు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 1950 జనవరి 26 భారతదేశ చరిత్రలో అతి గొప్ప దినమని,



పరిపాలనా మార్గదర్శి అయిన భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితముగా రూపొందించి ఆమోదింపజేయబడిందని భారతదేశ సమగ్రతను కాపాడే విధంగా రాజ్యాంగ రూపకల్పన జరిగిందని అన్నారు. అనంతరము నరసన్నపేట ఎండిఓ కార్యాలయము నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు 500 మంది విద్యార్థులతో 500 మీటర్ల జాతీయ జెండాను ఊరేగింపు నిర్వహించి జాతీయ పతాకం గురించి పట్టణ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులు యు.శాంతరావు, పి. దాలి నాయుడు పాల్గొని విద్యార్థులకు దేశ నాయకులు యొక్క విశిష్టతలు తెలియజేసి నేటి పౌరులే రేపటి భావిభారత పౌరులుగా ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులైన బోర రామారావు, వెలమల భాస్కర రావు, తర్ర సత్యనారాయణ పాగోటి లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా
# సిగిలిపల్లి మదన్ కుమార్

**టెక్కలి, జనవరి 26, మేజర్ న్యూస్:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా టెక్కలి మండలం తొలుసురుపల్లి గ్రామానికి చెందిన సభ్యుడిగా సిగిలిపల్లి మదన్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నిరంతరం విద్యార్థిని యొక్క సమస్యల పరిష్కారం కొరకు పనిచేస్తూ విద్యార్థుల్లోనూ జాతీయ భావాన్ని పెంపొందిస్తూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తుండడమే కాకుండా జాతీయ పునర్నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నటు వంటి సంస్థ ఏబీవీపీ అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ ఏబీవీపీ అనీ, అలాంటి గొప్ప సంస్థలో పని చేస్తున్నందుకు నేను చాలా అదృష్టంగా భావిస్తున్నాననీ చెప్పారు. మదన్ కుమార్ ఎంపిక పట్ల పలు విద్యా సంస్థల యాజమాన్యలు ప్రతినిధులు, విద్యార్థి సంఘ నాయకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# వైసీపీ కార్యకర్త హత్య

**ఆమదాలవలస, జనవరి 26, మేజర్ న్యూస్**
ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త గురుగుబెల్లి చంద్రయ్య (41) శనివారం రాత్రి హత్యకు గురైనట్లు ఎస్సై సనపల బాలరాజు తెలిపారు. పోలీసుల అందించిన వివరాల మేరకు... శ్రీకాకుళంలో ఇంటర్మీడియట్ చదువుతున్న చంద్రయ్య కుమార్తె తను ఆమదాలవలసలో బస్సు దిగి ఫోన్ చేయగా కుమార్తెను ఇంటికి తీసుకు రావడానికి బొబ్బిలిపేట గ్రామం నుండి బయలుదేరిన చంద్రయ్య రాత్రి 10 గంటల అయినప్పటికీ ఇంటికి చేరుకోలేదు. భార్య ఈశ్వరమ్మ, బంధువులు చంద్రయ్య గురించి వెతకగా గ్రామ సమీపంలోని చెరువు గట్టు ఎగువున ఉన్న పొలంలో శవమై కనిపించడంతో భార్య ఈశ్వరమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాకుళం డిఎస్పి వివేకానంద, ఆమదాలవలస, శ్రీకాకుళం వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు పి.సత్యనారాయణ, పైడపు నాయుడు క్లూస్ టీం తో కలిసి సంఘటన స్థలానికి ఆదివారం ఉదయం చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి తలపై బలమైన గాయాలతో పాటు ఒంటిపై కూడా చిన్న చిన్న గాయాలు ఉండడంతో హత్య కేసుగా నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతానికి హత్యకు గల కారణాలు తెలియ రాలేదని పోస్టుమార్టం నివేదిక అనంతరం పలు కోణాల్లో దర్యాప్తును నిర్వహించి హంతకులను పట్టుకుంటామని సీఐ సత్యనారాయణ తెలిపారు.



# రాజ్యాంగ విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేద్దాం
### కణితి కిరణ్ కుమార్



**టెక్కలి, జనవరి 26, మేజర్ న్యూస్**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడంతోపాటు భారత రాజ్యాంగం మనందరికీ అందించిన ప్రాథమిక హక్కులను గుర్తించుకుంటూనే భారత రాజ్యాంగం నిర్దేశించిన విధులను కూడా ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని, అప్పుడే మన దేశం అని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలిచి ప్రపంచంలోనే ఒక అగ్రరాజ్యంగా రూపుదిద్దుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాలుగు మండల నాయకులు గవరయ్య,కుమార్, పల్లి.కోటి, షణ్ముఖ ,వెంకటరమణ ,బాలరాజు,వినోద్, భాస్కర్, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ నారాయణరావు

**కురుపాం, జనవరి26, మేజర్ న్యూస్ :**
76 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవా అవార్డు కురుపాం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నారాయణరావు ఆదివారం అందుకున్నారు కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని పోలీస్ శాఖకు సంబంధించి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ విధులను మరింత బాధ్యతగా చేపడతానని తెలియజేసి ఆనందం వ్యక్తం చేశారు.



## దేశం కోసం కృషి చేయడం
# ప్రతి భారత పౌరుడు బాధ్యత
### - బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ



**టెక్కలి, జనవరి 26, మేజర్ న్యూస్:**
టెక్కలి: దేశం కోసం కృషి చేయడం ప్రతి భారత పౌరుడు బాధ్యతని బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో స్థానిక రామకృష్ణ మఠంలో నియోజకవర్గ బిజెపి నాయకులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు రాంజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశానికి నేడు ఒక పండగ దినం అని, మనకు ఆగస్టు 15, 1947లో స్వతంత్రం వచ్చిందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఒక స్టీరింట్ కమిటీ ఏర్పటు చేయబడి రాజ్యాంగాన్ని రచించడం జరిగిందినీ, రాజ్యాంగ రచన కొరకు 2 సంవత్సరాల, 11 నెలలు, 18 రోజులు సమయం పట్టిందిని, జనవరి 26 1950 న మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందినీ, అప్పటినుండి ప్రతి సంవత్సరం జనవరి 26న మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. మనం స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులు ప్రతి భారతీయుడి కి రక్షణ కల్పించిన రాజ్యాంగం పట్ల విధేయత కలిగి జీవిస్తూ దేశం కోసం మన వంతు కృషి చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, దేశం కోసం దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గుణా మీనాకుమారు, జనరల్ సెక్రెటరీ శాసన పూరీ శ్రీను,ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు, బిజెపి సీనియర్ నాయకులు కామేశ్వరరావు రెడ్డి, ఉమా బాబు, నాగేంద్ర, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు చిత్ర పరిశ్రమకు బాలకృష్ణ చేసిన కృషికి గుర్తింపుగా పద్మభూషణ్
### - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, జనవరి 26, మేజర్ న్యూస్:**
తెలుగు చిత్ర పరిశ్రమకి సినీ నటుడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన కృషికి గుర్తింపుగా కేంద్రప్రభుత్వము పద్మభూషణ్ అవార్డు ప్రకటిచడం సంతోషించదగిన విషయంగా ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు ఆదివారం ఎల్ కోట పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నటన అనేది ఉద్యోగంలా భావించకుండా ఓ కళగా ఆరాధించే నటుడు నందమూరి బాలకృష్ణ అని. అటు నటన, ఇటు రాజకీయాలు, మరో పక్క వైద్య రంగంలో సేవలు... ఇలా ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పని చేస్తూ తెలుగు చిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన బాలకృష్ణ కృషికి గుర్తింపుగా పద్మభూషణ్ పురస్కారం లభించడంతో అన్ని వర్గాల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. అప్పుడెప్పుడో 1960ల్లో ఎన్టీఆర్ కు పద్మశ్రీ పురస్కారం లభించిదని, ఇన్నేళ్ళ తరువాత మళ్ళీ నందమూరి వంశానికి పద్మ భూషణ్ పురస్కారం రావడం సంతోషకర విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్,ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీతంపేట ట్రై కార్ చైర్మన్ శ్రీనివాసులు రాక

**సీతంపేట జనవరి 26 మేజర్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బోరగాం శ్రీనివాసులు సోమవారం సీతంపేట ఐటిడిఏ లో పర్యటించనున్నట్లు ఐటిడిఎ పీవో ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించి అనంతరం పలు గిరిజన గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంత మేర అందుతున్నాయో తెలుసుకోనున్నట్లు తెలిపారు.ట్రైకర్ చైర్మన్ తో పాటు ముగ్గురు డైరెక్టర్లు కూడా ఈ పర్యటనలో పాల్గొననున్నారు. కావున ఈ కార్యక్రమానికి ఐటీడీఏ సెక్టోరల్ అధికారులు, ఇతర సిబ్బంది హాజరు కావాలని పివో కోరారు.

## ఉన్నత పాఠశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలకు
# సమన్వయ సమావేశం

**కొత్తూరు జనవరి 26(మేజర్ న్యూస్) :**
కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఘనం నిర్వహించాలని పూర్వపు విధ్యార్థులు నిర్ణయించారు.1950 ప్రారంభించినకొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ ఏడాదికి75సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్బంగాప్లాటినం జూబ్లీ ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. వీటి నిర్వహణ కోసం కమిటీలు



వేయాలని పాఠశాల హెచ్ యం వై గోవిందరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ లో నిర్ణయించారు1950 నుండి ఈపాఠశాల లో చదువుకొన్న విధ్యార్థులు ఏ స్థాయిలో ఏ ప్రదేశంలో ఉన్నారోవారి యొక్క వివరాలు సేకరించాలని సమావేశంనిర్ణయించింది. పాఠశాల ఎంతో మందికి తీర్చి దిద్దిఉన్నత స్థాయిలో నిలబెట్టిందని ఎవరు ఏ ప్రదేశంలో ఉన్న వారికి జూబ్లీ ఉత్సవాలకు ఆహ్వానించాలనిసమావేశం నిర్ణయించింది. కార్యక్రమానికి హెచ్ యంవై గోవిందరావు అధ్యక్షత వహించగా వై గోపాల దాస్నాయుడు, లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు, మాజీ సర్పంచ్ తాతబాబు, పొగిరి అర్జున, వడమ శ్రీనివాసరావు, మన్మధరావు,లోతుగెడ్డ జనార్ధనరావువైశ్యరాజు నాగరాజు, యతిరాజు, ప్రసాదరాజు, బారాటం గోవిందరావు గండివలస ఆనందరావు, యల్ ఆనందరావు , అల్లు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**కోటబొమ్మాళి, జనవరి 26, మేజర్ న్యూస్:**
మండలంలో ఆదివారం వాడవాడలా 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయఅవరణలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు హాజరయ్యారు.




అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో జూనియర్ సివిల్‌జడ్జి బిఎంఆర్. ప్రసన్నలత జాతీయ జెండాను అవిష్కరించి, కోటబొమ్మాళి మెయిర్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు. అలాగే స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ టిడిపి నాయకులతో కలిసి జాతీయ జెండాను అవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ అవరణలో ఎస్ఐ సత్యన్నారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు.

# పలువరు అధికారులకి ఉత్తమ పురస్కారాలు

**కోటబొమ్మాళి, జనవరి 26, మేజర్ న్యూస్:**
76వ గణతంత్ర్య వేడుకలు సందర్భంగా మండలంలో ఉత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వశాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతులు మీదుగా ఆదివారం శ్రీకాకుళంలో అవార్డులు అందజేశారు. అందులో



భాగంగా కోటబొమ్మాళి శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఉపాధిహామీ సీవో గొద్దు నారాయణ, వీఆర్వో పూతి రామారావు, అటెండర్ సోములు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే వారికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనులు తెలిపారు.

# బాధిత కుటుంబానికి సొమ్ములు జమ

**మెలియాపుట్టి. జనవరి 26. మేజర్ న్యూస్**



మెలియాపుట్టి మండలం వసుంధర గ్రామనికి చెందిన లక్ష్మీ నాయక్ అనే వ్యక్తి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు సాంకేతిక సమస్యల వల్ల సాధారణ సభ్యత్వం బదులుగా శాశ్విత సభ్యత్వం నమోదై ఆమె అకౌంట్ నుంచి లక్ష రూపాయలు పార్టీ కార్యాలయానికి వెళ్లిన విషయము అందరికీ తెలిసినదే. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి సమస్యను లక్ష్మీ నాయక్ తీసుకువెళ్లారు . ఎమ్మెల్యే ఎంజీఆర్ విజయవాడ కార్యాలయానికి మాట్లాడి ఆదివారం నాడు కార్యకర్త లక్ష్మీ నాయక్ అకౌంట్ నెంబర్ కు ఫోన్ పే ద్వారా 1,00,000/-రూపాయిలు ట్రాన్స్ఫర్.చేశారు. దీనితో బాధిత కుటుంబం ఎమ్మెల్యే ఎంజీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పాతపట్నం, జనవరి 26, మేజర్ న్యూస్:**
టెక్కలి జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవం వేడుకలు ముఖ్య అతిధిగా గౌరవ కళాశాల కరస్పాండెంట్ ఆన్నెపు ఉమ మహేశ్వర రావు గారు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం కళాశాల కరస్పాండెంట్ గారిచే జాతీయ జెండాను ఆవిష్కరన చేయించారు,కళాశాల కరస్పాండెంట్ అన్నెపూ ఉమ మహేశ్వర రావు గారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం త్యాగం చేసిన మహనీయుల సేవలు చిరస్మరణీయంగా ఉండిపోతాయన్నారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలు అమోఘమని,ఆయన వల్లే నేడు అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ మరియు డైరెక్టర్ ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు..

# బొబ్బిలి కోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ

**బొబ్బిలి, జనవరి 26: మేజర్ న్యూస్:**
బొబ్బిలి కోర్టు ప్రాంగణంలో ఆదివారం సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ గణతంత్ర దినోత్సవ వేడుకలు లో పాల్గొన్నారు.ఈ మేరకు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిణి రావు,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.ఎం.మురళి కుమార్, తదితరులు పాల్గొంటున్నారు.



# సర్వసత్తాక, లౌకిక ప్రజాస్వామ్యమే గణతంత్రం

## వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్

**శ్రీకాకుళం టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్**
సర్వాసత్తాక, లౌకిక ప్రజాస్వామ్యమే గణతంత్ర దినోత్సవమని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ పేర్కొన్నారు. నగరంలో స్థానిక పెద్దపాడు రోడ్డులో ఉన్న యోగా సెంటర్ లో మారుతీవాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు, సకలాభక్తుల గోవిందరావు ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి తమ ప్రాణాలనే తృణప్రాయంగా అర్పించిన మహానీయులను, స్వరాజ్య యజ్ఞంలో సమిధలైన గొప్ప వ్యక్తులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దాదాపు 200 ఏళ్ల బ్రిటిషర్ల పాలన నుంచి భరతమాతకు 1947 ఆగస్టు 15న విముక్తి లభించిందన్నారు. ఇక 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఈ రోజున గణతంత్ర వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. రాజ్యాంగం ద్వారా సమాజంలో కుల, మత భేదాలు లేకుండా ప్రజలందరికీ సమాన ప్రాథమిక హక్కులు కల్పించబడ్డాయన్నారు. భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను తెలుసుకొని రాబోయే తరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక గొంటి వీధిలో ఉన్న నిరాశ్రయుల భవనంలో ఉన్న వృద్ధులు, మహిళలు, చిన్నారులకు పొట్నూరు నాగేశ్వరరావు, రమణయ్య సౌజన్యంతో నూతన వస్త్రాలు అందజేశారు. యోగా గురువు ఓంకారస్వామి సౌజన్యంతో వారికి అల్పాహారం అందజేశారు. అనంతరం మారుతీవాకర్స్ క్లబ్ నెలవారీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మారుతీవాకర్స్ కార్యదర్శి పంచాది నారాయణరావు, కోశాధికారి కోరాడ విశ్వనాథం, రాష్ట్ర



కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్,ఉర్లం శివతేజ, కృష్ణప్రసాద్,జాలీవాకర్ వి.వెంకటరావు, బి.శంకర్, బోయిన విశ్వనాథం, యాళ్ల శ్రీనివాసరావు, రవ్వ నారాయణరావు, కంచరాన ప్రసాదరావు, పొట్నూరు సూర్యారావు, జామి శ్రీనివాసరావు, తంగుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు


**మెలియాపుట్టి. జనవరి 26. మేజర్ న్యూస్ :**
మెలియాపుట్టి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయంలో పీ. నరసింహ ప్రసాద్, తాసిల్దార్ కార్యాలయంలో బి.పాపారావు, జాతీయ పతాకావిష్కరణ చేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ గ్రామ సచివాలయాలలో ఆయా శాఖాధికారులు



జాతీయ జెండాను ఎగరవేశారు. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రానా ఈశ్వరమ్మ, ఏవో రాజేశ్వరమ్మ, సీనియర్ అసిస్టెంట్ తిరుపతిరావు, ఎంఈఓలు. ఎస్. దేవేంద్రరావు, ఎం. పద్మనాభరావు, టైపిస్ట్. జి .హేమలత, జూనియర్ అసిస్టెంట్ మురళి కుమార్ పాడి, కిరణ్, మురళి, శాంతి, భాస్కరరావు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునగపాకలో 76వ రిపబ్లిక్ డే వేడుకలు

**మునగపాక, జనవరి 26, మేజర్ న్యూస్**
మండలంలో అన్ని గ్రామాలలో 76వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు, మునగపాక పోలీస్ స్టేషన్లో ఎస్సై పి ప్రసాదరావు, తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ వి శేషుబాబు, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఎం ఉషారాణి, మునగపాక, వాడ్రపల్లి,నాగులపల్లి, తోటాడ, తిమ్మరాజుపేట హైస్కూలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిసర్వే డీటీ పడాల్, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, పోలమరశెట్టి మురళి నూకాలయ్య, ఉప సర్పంచ్ గోసాల గోవిందరాజులు, జెకె నాయుడు, మల్ల వరాహ నర్సింగరావు,వీర మహిళా సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.



# విఆర్ఓ కు ఉత్తమ అవార్డు



**దుంబ్రిగుడ, జనవరి 26, మేజర్ న్యూస్:-**
ఉద్యోగ విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేస్తు గిరిజనులకు అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం మండల కేంద్రంలోని స్థానిక పోతంగి పంచాయతీ విఆర్ఓ జి సత్యనారాయణకు ఉత్తమ అవార్డుకు ఎన్నిక చేశారు.అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శనివారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ విఆర్ వో కు ఉత్తమ అవార్డును అందజేశారు. ఉత్తమ అవార్డు అందుకున్న వీఆర్వోకు స్థానిక పంచాయతీ గిరిజనులు, రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# హైస్కూల్ అభివృద్ధికి సహాయం

**మునగపాక, జనవరి 26, మేజర్ న్యూస్**
మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, హై స్కూల్ అభివృద్ధి కొరకు సరిసా శివ గణేశ్వరరావు తన వంతు సహాయంగా =5000/ రూపాయలను ఉపాధ్యాయులకు అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, బొడ్డేడ వెంకటరమణ, దొడ్డి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్య శిబిరం

**సారవకోట, జనవరి 26, మేజర్ న్యూస్ :**
గుమ్మ పాడు పంచాయతీ అక్కివలస గ్రామంలో రాగోలు జేమ్స్ వైద్య సిబ్బంది సారధ్యంలో సర్పంచ్ బమ్మిడి నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా చుట్టు ప్రక్కల ఉన్న గ్రామ స్తులు వచ్చి వైద్య సేవలు సద్వినియోగం చేసుకున్నారు ఇలాంటి కార్యక్రమము ప్రతి ఆరు నెలలకు ఒకసారి సర్పంచ్ నిర్వహిస్తారని తెలిపారు పాల్గొన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేసి భోజన సౌకర్యాలు కల్పించారు.

# ఉత్తమ అధికారులుగా ఎంపీడీఓ, ఏఓ





**నెల్లిమర్ల, జనవరి 26, మేజర్ న్యూస్:**
నెల్లిమర్ల మండలం నుంచి ఇద్దరు ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు. ఉత్తమ ఎంపీడీఓగా రామకృష్ణ రాజు,ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా ఎం పూర్ణిమ, ఎంపికయ్యారు. విజయనగరం పోలీసు బ్యారక్స్ లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర వేడుకలలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ చేతులు మీదుగా వీరికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

# ఉత్తమ ల్యాబ్ అసిస్టెంట్ అవార్డు అందుకున్న నక్క ఝాన్సీరాణి

**గరుగుబిల్లి,జనవరి 26, మేజర్ న్యూస్:**
పార్వతీపురం మన్యం జిల్లా ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ అసి స్టెంట్ గా పని చేస్తున్న నక్క ఝాన్సీ రాణి ఆదివారం ఉత్తమ ల్యాబ్ అసిస్టెంట్ అవార్డును అందుకు న్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో ఆదివారం



నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగం గా జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఝాన్సీరాణి ఉత్తమ ల్యాబ్ అసిస్టెంట్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ ల్యాబ్ అసిస్టెంట్ అవార్డును ఝాన్సీరాణి అందుకోవడం పట్ల ఏరియా ఆసు పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ బి వాగ్దేవి అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో ఉత్తమ ల్యాబ్ అసిస్టెంట్ అవార్డును ఝాన్సీ రాణి అందుకున్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**దుంబ్రిగుడ, జనవరి 26, మేజర్ న్యూస్:-**
గణతంత్ర వేడుకలను మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయంలో, పాఠశాలల్లో అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన వేడుకల్లో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నజీబ్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పి రాంబాబు జాతీయ జెండాను ఆవిష్కరించగా, కండ్రుమ్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కే సంజీవరావు తోపాటు పలు శాఖ కార్యాలయంలో పాఠశాలల్లో ఉపాధ్యాయులు అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్మికులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

